ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, ఏప్రిల్ 17, 2026 | సంపుటి - 22 | సంచిక 199 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు



- రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత
- భానుడి భగభగలతో ఇంటికే పరిమితం అయిన జనం
- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

▸▸వివరాలు 6లో..



## వడదెబ్బతో కొడుకు మృతి

### తట్టులోలేక తల్లి మరణం

**జోగులాంబ గద్వాల, నినాదం:** జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. అప్పటివరకు కళ్ళముందే తిరిగిన కొడుకు అనంతలోకాలకు వెళ్లగా.. ఆ వార్త విన్న తల్లి గుండె తట్టుకోలేకపోయింది. కొడుకు మరణించిన గంటల వ్యవధిలోనే తల్లి కూడా కన్నుమూసింది. ఈ ఘటన అయిజ మండలం తూముకుంట గ్రామాన్ని శోక సంద్రంలో ముంచేసింది.

▸▸తరువాయి 2లో..

## మహిళా బిల్లుతో

# చరిత్ర సృష్టిద్దాం



వివరాలు 2

### డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు

- 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు • ఇందులో ఎలాంటి రాజకీయం లేదు
- వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది
- దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు
- మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం

## చారిత్రక ఘట్టానికి శ్రీకారం

- లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు
- డివిజన్ కోరిన విపక్ష సభ్యులు..స్పీకర్ అంగీకారం
- సభ ఆమోదంతో బిల్లులు ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి

*మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు.*

రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రాలకి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు.

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16(నినాదం):** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరా దు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ ప్రక్రియ ను మరింత ఆలస్యం చేయవద్దు అన్నా రు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవ రైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు.



## ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోను తప్పించబోయి ట్రాక్టర్‌ను వేగంగా ఢీకొట్టిన లారీ..
- ఘటనలో ఇద్దరు మృతి, మరో ముగ్గురి పరిస్థితి విషమం
- మృతులు స్థానిక కెమిలాయిడ్స్ కార్మికులుగా గుర్తింపు

2

## బొలెరో, రెడీమిక్స్ వాహనం ఢీ

- 8మంది మృతి.. పలువురికి గాయాలు
- ఏపీలోని మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు

2




2

## స్పీకర్ సహా 9మంది వివరణ కోరిన హైకోర్టు

- ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై
- విచారణ మే 6కు వాయిదా

## భారత్.. పాక్ విడదీసినట్లుగా ఏపీ విభజన



- తెలంగాణపై బిజెపి ఎంపీ తేజస్వీ నోటీదురుసు
- మహిళా బిల్లు, పునర్విభజనపై మొసలి కన్నీళ్లు
- రేవంత్ హైబ్రీడ్ మోడల్‌పైనా ఆగ్రహం

**న్యూఢిల్లీ, నినాదం:** లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరుగుతున్న చర్చ సందర్భంగా కర్ణాటకకు చెందిన బీజేపీ యువ ఎంపీ తేజస్వి సూర్య విపక్షాలపై, ప్రధానంగా డీఎంకే పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి హైబ్రీడ్ మోడల్‌పైనా విమర్శలు గుప్పించారు.

2

## మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

- ప్రధాని మోడీ మొదలు తేజస్వీ వరకు అందరిదీ అదేతీరు
- మండిపడ్డ బిఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

2

## తేజస్వి ఎంపి సభ్యత్వం రద్దు చేయాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్య



బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తేజస్వి లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని వ్యాఖ్యానించారు. 'తెలంగాణ డీఎనఏ ఉన్న ఎవరైనా తేజస్వి వ్యాఖ్యలను ఖండించాలన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి



- ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి
- ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్
- అమెరికా పెట్టుబడిదారులతో భాగస్వామ్యానికి సిద్ధం
- అమెరికన్ నేషనల్ వార్ కాలేజీ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

2

## విపక్షాల ఐక్యతకు పరీక్షా కాలం

- మహిళా బిల్లుపై పరస్పర విరుద్ధ వాదనలు
- ఎన్నికల ప్రచారంలో బిజీగా టిఎంసి ఎంపిలు


6

## ఎసిబికి చిక్కిన విద్యుత్ ఎడిఇ

- 30వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

**నల్గొండ, నినాదం:**

నల్గొండ జిల్లా దేవరకొండ ఏడీఈ సిరికొండ సైదులు గురువారం బాధితుడు నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ వలకు చిక్కాడు. గత సంవత్సరం కంబాలపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌పై పిడుగుపడి మరమ్మతులకు గురైంది. మరమ్మతులకు అయిన రూ.10 లక్షల బిల్లుల కోసం అధికారిని సంప్రదించగా లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు నల్గొండ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకుని, కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.






## పాఠశాలల్లో సదుపాయాల కల్పన

- పనులను ఎస్ఎమ్‌సీలకు అప్పగించాలి
- స్కూళ్లలో ప్రవేశాల పెంపునకు డోర్ టు డోర్ క్యాంపెయిన్
- మంత్రి నారా లోకేశ్ ఆదేశాలు

2

## ప్రజలంతా జనగణనలో పాల్గొనాలి

### జనగణనలో వివరాలు నమోదు చేసిన సీఎం చంద్రబాబు

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వీయ జనగణనలో తన వివరాలను నమోదు చేసుకున్నారు. జనగణన పక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

2

## వడదెబ్బతో కొడుకు మృతి

గ్రామానికి చెందిన కుర్వ మల్లికార్జున్ తీవ్రమైన వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయాడు. కంటిపాపలా పెంచుకున్న కొడుకు ఇక లేడన్న వార్త విన్న తల్లి కురువ రంగమ్మ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు మరణవార్తను ఆమె తట్టుకోలేక పోయింది. పుట్టెడు దుఃఖంతో ఆమె గుండె ఆగిపోయింది. ఒకే ఇంట్లో తల్లీకొడుకులు మ□తి చెందడంతో తూముకుంట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేస్తోంది.

### స్పీకర్ సహా 9మంది
## వివరణ కోరిన హైకోర్టు

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటు వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 9 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పార్టీ మారలేదని స్పీకర్ ప్రకటించిన 9 మంది ఎమ్మెల్యేల తో పాటు, స్వయంగా స్పీకర్ కూడా ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. వీరంతా తమ వాదనలతో కూడిన కౌంటర్ అఫిడవిట్‌లను దాఖలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జాబితాలో ఉన్న ఎమ్మెల్యేల్లో దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల క□ష్ణమోహన్‌రెడ్డి, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాష్‌గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి (సంజయ్), తెల్లం వెంకట్రావు ఉన్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ఈ ఎమ్మెల్యేలు సాంకేతికంగా పార్టీ మారలేదని, వారు ఇంకా బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారనే అర్థం వచ్చేలా స్పీకర్ తీర్పునిచ్చారు. అయితే, వారు బహిరంగంగానే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. స్పీకర్ నిర్ణయం ఏకపక్షంగా ఉందన్నది వారి ప్రధాన వాదన. ఈ కేసులో లోతైన విచారణ అవసరమని భావించిన హైకోర్టు, తదుపరి విచారణను మే 6వ తేదీకి వాయిదా వేసింది. ఈలోగా ప్రతివాదులందరూ తమ కౌంటర్లను దాఖలు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఈ కేసులో హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ కలిగిస్తోంది. ఒకవేళ కోర్టు అనర్హత వేటు విషయంలో కఠినంగా వ్యవహరిస్తే, రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉంటుందా అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా ఉంది.

## బొలెరో రెడీమిక్స్ వాహనం ఢీ

**కర్నూలు, నినాదం:** కర్నూలు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం మండలం చిలకలడోన వద్ద బొలెరో వాహనం`రెడీమిక్స్ లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది మృతిచెందగా.. 13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎమ్మిగనూరులోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలిక ఉన్నారు. కర్ణాటకలోని చిక్‌మంగళూరుకు చెందిన భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), బెల్లి (3), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ (60), లోలాక్షిగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మ□తి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల విచారణ వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మ□తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై ఏపీ మంత్రులు భరత్, జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన

**అమరావతి, నినాదం:** పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను ఎస్ఎమ్‌సీలకు అప్పగించాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను 3 స్టార్‌కు చేర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాల పెంపుదలకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించాలని చెప్పారు. ప్రభుత్వ కాలేజీల్లో అత్యుత్తమ మార్కులపై ప్రచారం కల్పించాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేశ్ ఉండవల్లిలోని నివాసంలో గురువారం సవి□క్ష నిర్వహించారు. నాణ్యమైన విద్యా బోధనకు ముఖ ఆధారిత హాజరు ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. ఉన్నత విద్యా సంస్థల్లో మరింత పారదర్శకత కోసం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్న ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ విషయంలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ, ఎయిడెడ్, □ప్రైవేట్ అన్ ఎయిడెడ్ డిగ్రీ, ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్యా సంస్థల వివరాలతో పాటు సిబ్బంది, విద్యార్థుల ముఖ ఆధారిత గుర్తింపు కోసం ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై మంత్రి ఆరా తీశారు.

## ప్రజలంతా జనగణనలో పాల్గొనాలి

**అమరావతి, నినాదం:** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వీయ జనగణనలో తన వివరాలను నమోదు చేసుకున్నారు. జనగణన పక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. హౌస్ లిస్టింగ్` హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో భాగంగా ఆన్ లైన్ ద్వారా వివరాల నమోదు పక్రియ గురువారం ప్రారంభమైంది. వెబ్ సైట్ ద్వారా ముఖ్యమంత్రి వివరాలను నమోదు చేసుకున్నారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ పక్రియను ఏపీ జనగణన డైరెక్టర్ జె.నివాస్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రజలు స్వయంగా ఆన్‌లైన్‌లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని ముఖ్యమంత్రికి తెలిపారు. మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎన్యుమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన పక్రియను చేపడతారని తెలియచేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పౌరులందరికీ సమానంగా అభివ□ద్ధి ఫలాలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. దీని కోసం కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని అభివ□ద్ధి ప్రణాళికల్ని రూపొందించటం అవసరమని, ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ఏపీలో జనగణన కార్యక్రమం జరుగుతోందని, ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివ□ద్ధికి బలమైన పునాది వేస్తుందని అభిప్రాయపడ్డారు. జనాభా లెక్కల కార్యక్రమం రెండు దశల్లో జరగనుందని, మొదటి దశలో ఇవాల్టి నుంచే ఇండ్ల గణన ప్రారంభమైందని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి ప్రారంభమయ్యే రెండో దశలో జనాభా లెక్కల సేకరణ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభమైన హౌస్ లిస్టింగ్` హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో ప్రజలు స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. సరైన వివరాలను నమోదు చేయటం ద్వారా రాష్ట్ర అభివ□ద్ధికి సహకారం అందించాలని ప్రజలను కోరారు. జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## తేజస్వి మాటలను భూతద్దంలో పెట్టీ చూడొద్దు

**బిఆరఎస్ నేతలకు బిజెపి నేత చురకలు**

హైదరాబాద్ :
బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు స్పందించారు. సూర్య వ్యాఖ్యలపై అర్థంపర్థం లేకుండా బీఆరఎస్ నేతలు మాట్లాడుతున్నారని అన్నారు. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్టు బీఆరఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని రామచంద్ర రావు మండిపడ్డారు. ఎంపీ సూర్య మాట్లాడిన దాంట్లో అంతరార్థం వేరని, బీఆరఎస్ అనవసర రాద్ధాంతం చేస్తుందని అన్నారు. 'తేజస్వి మాటలను భూతద్దంలో పెట్టీ చూడొద్దు. ఆయన తెలంగాణను పాకిస్థాన్‌తో పోల్చలేదు. జేఏసీలో బీజేపీ భాగంగా ఉంది. బీజేపీ లేకుంటే తెలంగాణ వచ్చేదా. తెలంగాణ ఏర్పాటుపై లోక్‌సభలో జరిగిన చర్చ సమయంలో బీఆరఎస్ ఇద్దరు సభ్యులు లేరు. అదే సమయంలో రాష్ట్ర ఏర్పాటు ను కాంగ్రెస్ యూ టర్న్ తీసుకుంది. దీంతో అనేక మంది ఆత్మహత్య చేసుకున్నారు. వీరందరి ఆత్మహత్యలకు కాంగ్రెస్ పార్టీ కారణం కాదా. వాజపేయి చాలా సాఫీగా ఒక్క రక్తం చుక్క పడకుండా మూడు రాష్ట్రాలు ఇచ్చారు' అని రామచంద్ర రావు గుర్తు చేశారు.

# చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

**న్యూఢిల్లీ, నినాదం:**
దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. ఈ బిల్లులపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించ నున్నట్లు సభాపతి తెలిపారు. ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతో పాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ పక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ` అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రధాని మోదీ ఈ సాయంత్రం లోక్‌సభలో ప్రసంగిస్తారు. ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. బిల్లు ఆమోదానికి మరో 68 మంది మద్దతు అవసరం. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది.

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ధి ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రా□లకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు అని మోదీ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రా□లకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం అని మోదీ స్పష్టం చేశారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి : మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఏప్రిల్16(నినాదం):**
తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ' బ□ందంతో గురువారం మంత్రి సమావేశమయ్యారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వ□ద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బ□ందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రా□నిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్‌లో రాష్ట్రా□న్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వ□ద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024`26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు.


**తెలంగాణ ప్రభుత్వము**
**రెవెన్యూ (భూసే) శాఖ ప్రాథమిక ప్రకటన**
**కలెక్టరేట్: మహబూబ్‌నగర్**

**ఫారం - VI**
**(చట్టం-30/2013 సెక్షన్ -11(1) మరియు రూల్-19లోని సబ్ రూల్ (1) చూడుము)**

**No. Rev/G1/LAG/0020/2026-G-Section** **తేది: 31.03.2026**

మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం క్రింద ప్రజోపయోగ నిమిత్తం అనగా డిస్ట్రిబ్యూటరీ తవ్వకం కొరకు మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండలంలోని మిడ్జిల్ గ్రామంలో మొత్తం ఎ. 5.05 గుంటల విస్తీర్ణము గల భూమి అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్ వారు భావిస్తున్నారు. జి.ఓ.ఎంఎస్. నెం. 51 నీటిపారుదల & సిఏడి (ఎల్ఎ ఆర్&ఆర్/ఎ2) శాఖ తేది: 25.07.2017 ప్రకారం ప్రభుత్వం వారు భూసేకరణలో సముచిత నష్టపరిహార హక్కు మరియు పారదర్శకత మరియు పునరావాసం మరియు పునరాశ్రయ చట్టం 2013లోని చాప్టర్-2 & 3 నిబంధనల యొక్క అమలు నుండి మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకంను మినహాయించినారు. అందువలన సదరు చట్టంలోని సెక్షన్ 4(1) క్రింద అవసరమైన విధంగా సామాజిక ప్రభావ మదింపు అధ్యయనం నిర్వహించబడలేదు. భూసేకరణ కారణంగా నిర్వాసితులయ్యే కుటుంబాలు లేవు. ప్రభావిత కుటుంబాల యొక్క పునరావాసం మరియు పునరాశ్రయం నిమిత్తం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వారు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా నియమించబడినారు.

అందువలన మహబూబ్‌నగర్ జిల్లాలోని మిడ్జిల్ మండలంలోని మిడ్జిల్ గ్రామంలో పైన తెలిపిన ప్రాజెక్ట్ కొరకు ఎ. 5.05 గుంటలతో ఎక్కువ లేదా తక్కువ ప్రామాణిక కొలత గల భూమి భాగం అవసరమై ఉన్నదని, భూసేకరణ క్రింద ఉన్న భూమి యొక్క సవివరమైన వివరణ దిగువ తెలియజేయడమైనది.

**షెడ్యూలు**

గ్రామము: మిడ్జిల్ మండలము: మిడ్జిల్ జిల్లా: మహబూబ్‌నగర్

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | మెట్ట/త.వ./తరి | భూమి రకము | సేకరించబడు భూమి ఎ గుం. | ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా | సరిహద్దులు ఉ | ద | తూ | ప | [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 178 | మెట్ట | పట్టా | 0.07 | రామ లింగారెడ్డి తండ్రి రామ్ చంద్రా రెడ్డి | | | | | | |
| 2 | 177 | మెట్ట | పట్టా | 1.08 | రాజ శేఖర్ రెడ్డి తండ్రి రామ్ చంద్రా రెడ్డి | | | | | | |
| 3 | 194 | మెట్ట | పట్టా | 0.03 | మహమ్మద్ మహబూబ్ బీ తండ్రి మొహమ్మద్ నన్నేషా | | | | | | |
| 4 | 194 | మెట్ట | పట్టా | 0.25 | సీత్ రెడ్డి తండ్రి రామ్ చంద్రా రెడ్డి | | | | | | |
| 5 | 194 | మెట్ట | పట్టా | 1.00 | రాజ శేఖర్ రెడ్డి తండ్రి రామ్ చంద్రా రెడ్డి | | | | | | |
| 6 | 193 | మెట్ట | పట్టా | 0.13 | తుప్ప కృష్ణయ్య తండ్రి నాగయ్య | | | | | | |
| 7 | 193 | మెట్ట | పట్టా | 0.12 | తుప్ప రామ్ చంద్రయ్య తండ్రి కృష్ణయ్య | | | | | | |
| 8 | 189 | మెట్ట | పట్టా | 0.03 | రమేష్ తండ్రి శేషారావు | | | | | | |
| 9 | 189 | మెట్ట | పట్టా | 0.03 | నారాయణ తండ్రి శేషారావు | | | | | | |
| 10 | 189 | మెట్ట | పట్టా | 0.02 | రామ్ లాల్ తండ్రి శేషారావు | | | | | | |
| 11 | 189 | మెట్ట | పట్టా | 0.02 | సాగర్ తండ్రి శేషారావు | | | | | | |
| 12 | 188 | మెట్ట | పట్టా | 0.18 | కమరం నాగ ఎల్లమ్మ భర్త రాములు | | | | | | |
| 13 | 188 | మెట్ట | పట్టా | 0.03 | టి. బాలయ్య తండ్రి ఎల్లయ్య | | | | | | |
| 14 | 188 | మెట్ట | పట్టా | 0.06 | రమేష్ తండ్రి శేషారావు | | | | | | |
| 15 | 188 | మెట్ట | పట్టా | 0.06 | నారాయణ తండ్రి శేషారావు | | | | | | |
| 16 | 188 | మెట్ట | పట్టా | 0.06 | రామ్ లాల్ తండ్రి శేషారావు | | | | | | |
| 17 | 188 | మెట్ట | పట్టా | 0.06 | సాగర్ తండ్రి శేషారావు | | | | | | |
| 18 | 187 | మెట్ట | పట్టా | 0.02 | 1) సీత్ రెడ్డి తండ్రి రామ్ చంద్రారెడ్డి 2) జైపాల్ రెడ్డి తండ్రి రామ్ చంద్రా రెడ్డి | | | | | | |
| | మొత్తం | | | 5.05 | | | | | | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస మరియు పునరాశ్రయ హక్కు చట్టం, 2013 (చట్టం నెం. 30/2013)లోని సెక్షన్ 11(1) లోని నియమాల క్రింద సంబంధితులందరికి జారీ చేయనైనది.

ఈ భూమికి సంబంధించిన ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్ఎ, ఆర్&ఆర్, యూనిట్-2, నీటిపారుదల ప్రాజెక్ట్ మహబూబ్‌నగర్ వారి కార్యాలయములో ఏ పని రోజునైనా కార్యాలయ పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. పైన చెప్పిన చట్టములోని సెక్షన్-12లో పేర్కొన్న విధంగా/ పొందుపరచిన విధంగా భూమిలోకి ప్రవేశించి మరియు సర్వే చేయుటకు ఏదేని భూమి యొక్క స్థాయిలను తీసుకొనుటకు, భూమి లోపల త్రవ్వుటకు లేదా బోరు వేయుటకు మరియు వారి పని తగిన విధంగా నిర్వహించుట కొరకు అవసరమైన అన్ని ఇతర చర్యలు చేపట్టుటకు జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్/ కలెక్టర్ సహిత సముచిత ప్రభుత్వ వారు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, ఎల్ఎ, ఆర్&ఆర్ యూనిట్-2, నీటి పారుదల ప్రాజెక్ట్ మహబూబ్‌నగర్ మరియు అతని సిబ్బందిని నియమించినారు.

సెక్షన్ 11(4) క్రింద ప్రకటన ప్రచురించిన తేది నుండి కలెక్టర్ వారి ముందస్తు అనుమతి లేకుండా అట్టి భూమికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు లేదా ఏవేని లావాదేవీలకు కారణం కారాదు అనగా అట్టి భూమిని అమ్మరాదు/ కొనుగోలు చేయరాదు లేదా ఎటువంటి తాకట్టు రుణభారములు కల్పించే చర్యలు చేపట్టరాదు.

చట్టంలోని సెక్షన్ 15 క్రింద పొందు పరచినట్లుగా సదరు ప్రకటన ప్రచురించిన తేది నుండి 60 (అరవై రోజుల) లోగా భూసేకరణకు సంబంధించి ఎవరైనా ప్రయోజనం గల వ్యక్తులకు అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటిని జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ వారి సమక్షంలో దాఖలు చేయవలెను.

సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, భూ.సే ఆర్&ఆర్ యూనిట్-2, నీటిపారుదల ప్రాజెక్ట్స్, మహబూబ్‌నగర్
సం/- అదనపు కలెక్టర్, (రెవెన్యూ) మహబూబ్‌నగర్
సం/- ఖుష్బు గుప్తా ఐఏఎస్, జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్

DIPR RO No. 59/LA-PP-ADVT/PUB/2026-27


# తేజస్వి ఎంపి సభ్యత్వం రద్దు చేయాలి

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తేజస్వి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా ఉన్నాయని, వాటిని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. అలాగే తేజస్వి లోక్‌సభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. 'తెలంగాణ డీఎన్ఏ ఉన్న ఎవరైనా తేజస్వి వ్యాఖ్యలను ఖండించాలి. ఈ విషయమై తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు స్పందించడం లేదన్నారు. తేజస్వి సూర్య ఓ తెలివిలేని వ్యక్తి అంటూ విమర్శలు గుప్పించారు. పోరాటం ద్వారా ఏర్పాటైన తెలంగాణను అవమానించారు' అని పొన్నం పేర్కొన్నారు.

**మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత**

పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్ `పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. స్వయంగా ప్రధానమంత్రి మోదీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టు కుందని విమర్శించారు.

**భారత్.. పాక్ విడదీసినట్లుగా ఏపీ విభజన**

పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందంటూ డీఎంకే చేస్తున్న వాదనలను ఆయన 'మొసలి కన్నీళ్లు'గా అభివర్ణించారు. తెలంగాణ సిఎం హైబ్రిడ్ మోడల్‌ను ఆయన ఫూలిష్ ఆర్యగుమెంట్‌గా అభివర్ణించారు. జిఎస్‌డిపి అంటూ చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ఇది రాజ్యాంగం ప్రకారం చెల్లదని అన్నారు. అలాగే తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వివాదాస్పద కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ తో పోల్చారు. బ్రిటీష్ వారి కంటే చెత్తగా ఏపీని విభజించారని ఆరోపించారు. భారత్ నుంచి పాకిస్తాన్ ను విడదీసినట్లుగా ఏపీని విభజించారని అన్నారు. ఇలాంటి విధానాలతో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి హైబ్రీడ్ మోడల్ అంటూ చేస్తున్న వాదనలను తిప్పి కొట్టారు. జిఎస్‌డిపి బాగా ఉన్నప్పుడు సీట్లు పెంచితే...తగ్గితే సీట్లు తగ్గించాలా అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ విధానాలే ఇలా ఉంటాయని అన్నారు.

**తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ**

**కవిత మండిపాటు**

తెలంగాణ ఉద్యమాన్ని ఇండియా`పాకిస్థాన్ విభజనతో పోల్చడంపై జాగతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. మిస్టర్ తేజస్వీ సూర్య.. తెలంగాణ ప్రజల 6 దశాబ్దాల ఆకాంక్ష అంటే నీకు అంత చులకనా? ఎంత ధైర్యం ఉంటే ఇక్కడి పోరాటాన్ని అంతలా కించపరుస్తావు? అంటూ నిప్పులు చెరిగారు. ఆరు దశాబ్దాల వివక్షకు వ్యతిరేకంగా, ఆత్మగౌరవం కోసం చేసిన ఈ మహోద్యమాన్ని తక్కువ చేసి మాట్లాడటం అజ్ఞానానికి పరాకాష్ట అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను కూడా తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలతో అవమానించారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, తెలంగాణ అస్తిత్వంపై జరిగిన దాడి అని ఆమె అన్నారు.

# ఘోరో రోడ్డు ప్రమాదంతో రక్తమోడిన పేట రహదారి





**అశ్వారావుపేట, ఏప్రిల్ 16(నినాదం)**

జిల్లా ప్రధాన అధికారి కారు వేసిన సడన్ బ్రేక్ వల్లే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట జాతీయ రహదారి రక్తసిక్తంగా మారిందా..!? ఈ తప్పిదం మూలంగానే రెండు నిండు ప్రాణాలు బలికాగా, మరో ముగ్గురు మరణపు అంచున పోరాడుతున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ కారు వేసిన బ్రేక్ మూలంగా అటుగా వస్తున్న ఆటో సైతం బ్రేక్ వేయడం.. గమనించని లారీ డ్రైవర్ ఆటోను ఢీకొట్టి.. పక్కకు తప్పించడంతో ట్రాక్టర్‌ను ఢీకొట్టడం మూలంగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు వాపోతున్నారు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఖమ్మం రోడ్డు నుండి అశ్వారావుపేట వైపు వస్తున్న లారీ, ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టడం వల్ల ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. అదే ట్రాక్టర్‌పై ఉన్న మరో ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదానికి గురైన ట్రాక్టర్ స్థానిక కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీకి చెందినదిగా గుర్తించారు. ట్రాక్టర్‌పై పరిశ్రమలోని వ్యర్థాలను పారబోసేందుకు వెళుతున్న క్రమంలో ఈ ఘటనలో ఈ సంఘటన చోటుచేసుకుంది. పరిశ్రమలో పనిచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ చిట్లూరి కృష్ణయ్య (57), కొవ్వాసి నాగరాజు(25) అక్కడికక్కడే మ తి చెందగా, మరో ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. భారీ రోడ్డు ప్రమాదంలో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

**ప్రమాదానికి ప్రధాన కారణం**

**జిల్లా ప్రధాన అధికారేనా ?**

స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో జరిగిన ఈ ప్రమాదానికి ప్రధాన కారణం జిల్లా అధికారి తప్పిదం ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. అశ్వారావుపేటకు వచ్చిన జిల్లా అధికారి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోకి వెళ్లే ప్రయత్నంలో కారు హఠాత్తున తిప్పి బ్రేక్ వేయడంతో, అటుగా వస్తున్న ఆటో హఠాత్తుగా ఆగడం, ఆ ఆటోని వేగంతో వస్తున్న ఒక లారీ ఢీకొట్టగా ఆటో వెళ్లి జిల్లా అధికారి కారును ఢీకొట్టింది. లారీ డ్రైవర్ పక్కకు అదే అతివేగంతో తిప్పడం వల్ల అటుగా వస్తున్న కెమిలాయిడ్స్ వ్యర్థాలతో వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. కాగా, ఈ భారీ ప్రమాదానికి మూల కారణం సదరు జిల్లా అధికారి కారేనని స్థానికులు విమర్శిస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ఇందుకుగాను తగిన చర్యలు ఏ విధంగా ఉండబోతున్నాయి, అనే ఆలోచనలు చూసిన వారిలో కలుగుతున్నాయి. నిన్ననే జరిగిన 'ఎరైవ్ ఎలైవ' ప్రోగ్రాంలో కూడా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు రోడ్డు ప్రమాదాల గురించి వివరించడం జరిగింది. మరి ఆ రోడ్డు ప్రమాదం ఒక అధికారి వల్లనే జరిగితే, తదుపరి చర్యలు ఎలా ఉండబోతున్నాయోనని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు.

**కార్మికుల కుటుంబాలకు న్యాయం జరిగేనా..?**

అశ్వారావుపేట మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాలుగా నడుస్తున్న కెమిలాయిడ్స్ పరిశ్రమలో పనిచేసే కార్మికులు ఎన్నో యంత్రాల మధ్య ప్రమాదకరమైన పనుల్లో చేస్తుంటారు. మరి ఇటువంటి ప్రమాదకరమైన యంత్రాల పరిశ్రమలో చేసే కార్మికులకు కనీస ప్రమాద బీమా ఉందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి పరిశ్రమ అయినా, అక్కడ పని చేస్తున్న కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలి. భారీ రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇద్దరు కార్మికులకు ఈ ప్రమాద బీమా తప్పనిసరిగా అందించాలని, వారి కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE V ADDL.DISTRICT JUDGE R.R.DISTRICT AT::L.B.NAGAR
O.S.No. 310 OF 2024

BETWEEN:
Epuri Ravikanth .......Plaintiff
AND
Epuri Vijaya Laxmi & others ............ Defendants

To,
1.Epuri Vijaya Laxmi, W/o. E.Sudhakar,Aged about 68 years, Occ: House wife,
2.Epuri Sudhakar, S/o. Subbaiah,Aged about 78 years, Occ: Pensioner,Both are R/o. H.No.17-88, Plot No.302, Swagruha Heights,Kamalanagar, Dilsuknagar, Hyderabad.

You are hereby informed that the Plaintiff had instituted the above suit against you i.e., Defendant No.1&2 and another, seeking for the relief of Suit for Declaration of Title and consequential injunction pertaining to the suit schedule -A&B properties & Declaration of Title and recovery of possession and to declare Regd. Sale deeds are null and void and not binding on the plaintiff pertaining to the suit schedule-C&D properties. The summons was also sent to you to the above said address several times in the above suit from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hereby informed that the above suit is stood posted to **06.05.2026** for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said court at **10.30a.m., on 06.05.2026**, without fail. If you don't attend the case on that date, the said suit will be decided in your absence. Hence this Notice.

By order of the Court
(GAJJALA VENKATA REDDY)
ADVOCATE
CHAMBER OF LAWYERS COLLECTIVE
Plot No.272, H.No 11-13-1055, Road No10, Vasavi Colony, Kothapet, Ranga Reddy Distirct.
CellNo.9989286688


# లక్ష్యాలను 100శాతం సాధించడంలో సెర్ప్ సిబ్బంది కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
శ్రీనిధి రుణాల పంపిణీ, రికవరీలో జిల్లా ముందుండాలి...
సెర్ఫ్ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్



**పెద్దపల్లిరూరల్, ఏప్రిల్16(నినాదం):** స్వశక్తి సంఘాల ఆదాయాభివృద్ధికి ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలను 100శాతం సాధించడానికి సెర్ప్ సిబ్బంది కృషి చేయాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సెర్ప్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ కార్యక్ర మంలో రాష్ట్రవ్యాప్తంగా సంఘాల కవరేజ్‌లో పెద్దపల్లి జిల్లా అగ్రస్థానంలో నిలిచినందుకు సిబ్బందిని అభినందించారు.ఇదే స్ఫూర్తితో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా బ్యాంక్ లింకేజీ,శ్రీనిధి రుణాల పంపిణీ,రికవరీలో జిల్లాను ముందంజలో ఉంచేలా అందరూ కృషి చేయాలని కోరారు.మహిళా సంఘాల సభ్యులకు ఫుడ్ ప్రాసెసింగ్ రుణాల గ్రౌండింగ్ ప్రక్రియను బ్యాంక్ మేనేజర్లతో సమన్వయం చేసుకుని వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి మండలంలో రుణాల లక్ష్యాలను పూర్తిచేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో మహిళ శిక్షణల సంస్థ విహబ్ ఆధ్వర్యంలో మహిళలను పారిశ్రా మికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.విహబ్ శిక్షణల కోసం నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మహిళలను సమీకరించి శిక్షణలకు హాజరయ్యేలా సెర్ప్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు.సిబ్బంది అందరూ సమన్వయంతో కృషి చేసి అన్ని అంశాలలో జిల్లాను అగ్రభాగంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.కాళిందిని, అదనపు డి.ఆర్.డి.ఓ బి.రవీం దర్, డి.పి.ఎం,లు వెంకట రమణ,సంజీవ్, శ్రీనిధి ఆర్.ఎం.దుర్గాప్రసాద్, ఏపీఎంలు,శ్రీనిధి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## సెషన్స్ జడ్జిని కలిసి ఎస్పీ



**వికారాబాద్, ఏప్రిల్ 16(నినాదం) :** ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వికారాబాద్ జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి ఎం.నాగరాజు ను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా గురువారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ నేపథ్యంలో పలు విషయాలను వారు ముచ్చటించారు.

## వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకరణలో
# పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం) :** ఢిల్లీ పార్లమెంట్ ఆవరణ లో తెలంగాణ నుండి రాజ్యసభ సభ్యులు గా నియమించబడిన వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కుదుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.అనంతరం శ్రీశైలం గౌడ్ రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి రాజ్యసభలో తెలంగాణ వానిని మరింత బలంగా వినిపించి తెలం గాణ అభివృద్ధిలో వేం నరేందర్ రెడ్డి భాగస్వామ్యం మరింత ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, హుస్నాబాద్ కాంగ్రెస్ నాయకుడు బొమ్మ శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో
# అరేయ్ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

సూరారం సీతారామయ్య నర్సింగ్ కళాశాలలో ఏసిపి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా నర్సింగ్ విద్యార్థుల తో ట్రాఫిక్ ఏసి పీకే వెంకటరెడ్డి రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేయించారు. అనంత రం ట్రాఫిక్ ఏసిపి కె వెంకటరెడ్డి నర్సింగ్ కళాశాల విద్యార్థులతో మా ట్లాడుతూ రోడ్డు ప్రమా దాలు ఎలా జరుగుతున్నాయో, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, హెల్మెట్ స్ట్రాప్ సరిగా ధరించకపోతే జరిగే ప్రమాదాలు, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, సీట్ బెల్ట్ వినియోగం వంటి అంశాలపై వీడియో లను ప్రదర్శిస్తూ అవ గాహన కల్పించా రు. జీడిమెట్ల ట్రాఫిక్ ఏసిపి కె. వెంకట్ రెడ్డితో పాటు, బాల గంగి రెడ్డి, ఏ.సి.పి కుత్బు ల్లాపూర్ , సుధీర్ కృష్ణ, ఇన్స్పెక్టర్ సూ రారం పి.ఎస్, డాక్టర్ కె దక్షయాని, ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో భైంసా వశిష్ట విద్యార్థుల ప్రభంజనం

రాష్ట్రస్థాయిలో మెరిసిన ప్రతిభ




**నిర్మల్ ప్రతినిధి, భైంసా: ఏప్రిల్ 16 (నినాదం):** నిర్మల్ జిల్లా భైంసా మండల కేంద్రంలోని వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి రికార్డు సృష్టించారు. విద్యార్థులు సాధించిన ఈ ఘనతను పురస్కరించుకుని గురువారం కళాశాల ప్రాంగణంలో విజేతలను మరియు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె. మహాలక్ష్మి 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించి కళాశాల పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టారు. అలాగే బైపీసీ విభాగంలో డి. వర్ష (944), ఎస్. ప్రతిక్ష (926), ఎల్. ఖుషి (918), మరియు ఏ. మహిత అత్యధిక మార్కులతో తమ సత్తా చాటారు. ప్రథమ సంవత్సర ఫలితాల్లోనూ విద్యార్థులు అద్భుతమైన మా ర్కులు సాధించారు. బైపీసీలో ఉమే ఐమాన్ 440కి గాను 437 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవ గా, అమూల్య (425) మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో శ్రీదుర్గా (445/470), ఎన్. అక్షయ (439), ఆర్షిని ఫాతిమా (438) మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వి. సత్య నారాయణ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందు లు ఎదుర్కొంటూ తమ పిల్లలను చదివిస్తున్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉందన్నారు. క్రమశిక్షణ, తపనతో చదువుపై దృష్టి సారిస్తే అత్యుత్తమ ఉద్యోగాలు సాధించవచ్చని ఆయన సూచించారు. 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించిన ఉమే ఐమాన్ పట్టుదల ను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. అనంతరం ప్రిన్సిపాల్ వెంకటేష్, అధ్యాపక బృందం సభ్యులు ధర్మపురి, గంగాధర్, రాజు, సంతోష్ గారితో కలిసి ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన అధ్యాపకులను శాలువాలతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల విజయానికి కారణమైన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉష్ణోగ్రతలపై అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ హరిత



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16(నినాదం) :** వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. ముఖ్యంగా ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, అలాగే వ్యవసాయ, నిర్మాణ, రవాణా, పారిశుధ్య రంగాల్లో పనిచేసే కార్మికులు ఎండ వేడి ప్రభావానికి గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజల రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు రెడ్ క్రాస్, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక బృందాల సహకారం తీసుకోవాలని ఆదేశించారు. వేడి సంబంధిత అనారోగ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వడగాలి ప్రభావంపై జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ మార్గదర్శకాల ప్రకారం నివేదికలు సేకరించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం, తగినంత నీరు తాగాలని ప్రచారం చేయాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతల సమయంలో వృద్ధులు, పిల్లలు, మహిళలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వాతావరణ సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్లను పరిశీలిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వడదెబ్బ బాధితులకు ప్రాథమిక చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అధిక వడగాలుల ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేసి, రేడియో, టీవీ, సోషల్ మీడియా ద్వారా హెచ్చరికలు అందించాలన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు వంటి భవనాలను అవసరానికి అనుగుణంగా తాత్కాలిక శీతలీకరణ కేంద్రాలుగా ఉపయోగించేందుకు సిద్ధం చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, సామాగ్రి సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత ఆదేశించారు.

# ఆ ఊరిలో నేటికీ అంటరానితనమే




దళితులకు హేర్ కటింగ్ చేయడం లేదు
విద్య ఉద్యోగాలు పొందిన గ్రామంలో ఈ పరిస్థితి
హేర్ కటింగ్ చేసుకోవాలంటే పక్కగ్రామమే దిక్కు
రెండు దఫాలు మాదిగ లు సర్పంచ్ లుగా, ఎంపిటిసిలు ప్రాతినిధ్యం వహించినా వీడని వివక్ష



**కొడంగల్, ఏప్రిల్ 16(నినాదం) :** ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి78 ఏళ్ళు గడుస్తున్నా ఆ ఊరిలో మాత్రం నేటికీ అంటరానితనమే కొనసాగుతుంది. అదెక్కడో కాదు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహించే కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలంలోని ఏర్పుమళ్ళ గ్రామంలో ఇలాంటి పరిస్థితి కొనసాగుతుందంటే ఈరాష్ట్రంలో దళితులకు ఎలాంటి స్థానం, ఆత్మగౌరవం ఉందనేది అర్థం చేసుకోవచ్చు. ఏర్పుమళ్ళ గ్రామం బొంరాస్ పేట్ మండల కేంద్రానికి 8కిలోమీటర్ల దూరం, నియోజకవర్గ కేంద్రానికి 17 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల నుంచి ఇతర కులాలకు చెందిన కొందరు మండల, నియోజకవర్గ స్థాయి రాజకీయాలలో పేరుగాంచిన వ్యక్తులు ఉన్నారు.మాదిగ కుటుంబాలకు చెందిన సర్పంచ్ లు ఇంతవరకు ఒకసారి ,ఇప్పుడు మాదిగ సర్పంచ్ నే కొనసాగుతున్నారు.ఊరిలో మాదిగ కుటుంబాలు 70 ఉన్నాయి. మొత్తానికి ఈఊరిలో రెండు దఫాలుగా మాదిగ కులస్తులు సర్పంచ్ లుగా, రెండు దఫాలుగా ఎంపిటిసిలు గా ప్రాతినిధ్యం వహించినప్పటికీ తమ కులానికి మాత్రం అంటరానితనం పోలేదనీ, అంటరానితనం మాయని మచ్చగానే మిగిలి ఉంది అంటున్న మాదిగ కులస్తులు వాపోతున్నారు. మాదిగ కులం నుండి ఒకరు ఎస్ బి ఐ బ్యాంకు మేనేజర్ గా, ముగ్గురు పోలీసు హోం గార్డులు గా,ఇద్దరు మహిళలు ఆశా వర్కర్లు గా,ఇతర కులాలకు చెందిన కొందరు లాయర్లు గా,కొందరు టీచర్లు గా, కొందరు పోలీసులు గా, కొందరు పంచాయతీ కార్యదర్శులు గా వివిధ ఉద్యోగాల్లో కొనసాగుతున్నారు.దీన్ని బట్టి చూస్తే గ్రామం విద్యలో వెనకబడలేదని, విద్య ఉద్యోగాల్లో రాణిస్తున్నారనేది స్పష్టంగా కనపడుతోంది. అయినప్పటికీ వివక్ష మాత్రం వీడడం లేదు. సామాజిక స్పృహ కలిగిన మాదిగ కులానికి చెందిన పెద్దమనిషి గత ఇరవై ఏళ్ళ క్రితం ఊరూరా దళిత సంఘాలను ఏర్పాటు చేసి, మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో పోరాటం చేసి రెండు గ్లాసు ల పద్దతి, అంటరానితనం,దేవాలయ ప్రవేశం అనే అంశాలపై రాజీలేని పోరాటం చేశారు. ఆయన పోరాట ఫలితంగా అనేక గ్రామాల్లో అంటరానితనం, రెండు గ్లాసుల పద్దతి, కనుమరుగైనాయి.ఈవిధంగా ఏర్పుమళ్ళ గ్రామం రాజకీయ, ఉద్యోగ, విద్య, సామాజిక,అన్ని రంగాల్లో ప్రత్యేక పేరుగాంచింది. గ్రామానికి ఇంత చరిత్ర ఉన్న ఈ గ్రామంలో ఇప్పటికీ అంటరానితనం ఉందంటే నమ్మశక్యం కానీ ప్రశ్నే.అవును నిజంగానే ఇప్పటికీ అంటరానితనం ఉందనడంలో సందేహం లేదు.

**గ్రామ పెద్దలదే తుది నిర్ణయం..**

ఊరిలో రెండు హేర్ కటింగ్ షాప్ లు కొనసాగుతున్నాయని,, షాప్ కి వెళితే తమకు హేర్ కటింగ్ చేయడం లేదని,క్షవరం చేయడం లేదని, మాదిగ లు వాపోతున్నారు.మాదిగలకు హేర్ కటింగ్ చేస్తే ఇతర కులస్తులు మళ్ళీ హేర్ కటింగ్ చేయించుకోడానికి ఆగిపోతారని, మీకు కటింగ్ చేస్తే మా గిరాకీ దెబ్బతింటుందని,హేర్ కటింగ్ షాపు వారు అంటున్నట్లు మాదిగ లు అంటున్నారు. ఊరి పెద్దమనుషులు చెబితే మాత్రం మాదిగ లకు కూడా హేర్ కటింగ్ చేస్తామని ఊరి పెద్దమనుషులకు భారాన్ని వదిలేస్తూ మంగలి వారు చేతులు దులుపుకుంటున్నారు.

**హేర్ కటింగ్ చేసుకోవాలంటే పక్క గ్రామమే దిక్కు..**

హేర్ కటింగ్ చేసుకోవాలంటే పక్కనే ఉన్న నాందార్ పూర్ గ్రామానికి వెళ్తున్నామని, పక్క గ్రామంలో కూడా ఒకే ఒక్క కటింగ్ షాప్ లో మాత్రమే మాకు కటింగ్ చేస్తున్నారనీ, ఏళ్ళ తరబడి ఇదే తంతు కొనసాగుతుందని ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన మాదిగ లు అంటున్నారు. ఇంకా ఎన్నేళ్ళు పక్క గ్రామానికి వెళ్తామని, ఉరిలో పుట్టిన మాకు కటింగ్ చేయకపోవడమేంటని, గత ఏడాది అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో గ్రామ పెద్దల సమక్షంలో సైతం ఈ సమస్య ను లేవనెత్తామని, అంబేద్కర్ సాక్షిగా మాబాధలు బహిరంగంగా చెప్పుకున్నప్పటికీ, గ్రామ పెద్దలు గానీ, మంగలి వారు గానీ చెవిన పెట్టడం లేదని, లిమేము మనుషులం కాదా?లి అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# మెయిన్ రోడ్డుపై లైట్లు వెలిగేది ఎప్పుడో

కరెంటు ఉన్నా మెయిన్ రోడ్డు అంధకారమే
నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాధుడు లేడు



**చేర్యాల, ఏప్రిల్17 (నినాదం) :** చేర్యాల మండల కేంద్రంలో హవే రోడ్డుపై నిర్మించిన లైట్లు వెలుగుతలేవు కొన్ని లైట్లు వచ్చిన అంతంత మాత్రశీ వెలుగుతున్నాయి రాత్రివేలల్లో ప్రయాణించలాంటే వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు రోడ్డుకి ఇరువైపులా వాహనాలు నిలిచి ఉండడంతో వెలుతురు సరిగా లేక ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు సాయంత్రం వేళల్లో రోడ్డుపై రద్దీగా ఎక్కువ ఉండటంతో ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతూనే ఉంది చుట్టుపక్క ప్రాంతాల వెళ్లే వ్యాపారస్తులు, వాహనదారులు, పాదాచారులు, రోడ్డుపై అంధకారం ఉండడంతో ప్రాణాలు అరచేతులు పెట్టుకొని ప్రయాణిస్తున్నారు అంగడి బజార్ నందు రోడ్లు గుంతలుగా ఉండటంతో వెలుతురు లేక ప్రయాణం మరింత జటిలంగా మారింది లైట్లు ఎప్పుడు బాగు చేస్తారో ప్రయాణం ఎప్పుడు సాఫీగా సాగుతుందో ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఏదేమైనా సంబంధిత అధికారులు ప్రత్యేకమైన దృష్టి పెట్టి మెయిన్ రోడ్డుపై లైట్లు బాగు చేయాలని ప్రజలు కోరుకుంటున్నాను


**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
SMFG Grihashakti — Nayi Asha. Naya Vishwas.
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి-400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్ జోన్, ఐటి పార్క్ టవర్-బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లే రోడ్, పొరూర్ చెన్నై-600116, TN

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) లోని నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తు (సెక్యూర్డ్ ఆస్తులు)లను SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇంతకుముందు SMHFC గా రిఫర్ చేయబడును) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి SMHFC సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనెందుకు దిగువ తెలిపిన తేది మరియు సమయమున "ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర : ధరావత్తు సొమ్ము : | ఇ-వేలము తేది & సమయం | బయానా దాఖలు తేది |
|---|---|---|---|---|---|
| 1. | LAN No. 605639511427619 & 605639211398410 1) ఆకారపు సరిత భర్త ఆకారపు రాము 2) ఆకారపు రాము తండ్రి ఆకారపు సోమయ్య 3) శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ (యజమాని) | జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వర్ధన్నపేట అధికార పరిధిలో మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, రెవెన్యూ జిల్లా వరంగల్, వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలం, జి.పి. కొత్తూరు పరిధిలో కోహూర్ గ్రామంలో ఉన్నజిపి ఇంటి నం.3-13 (పాతది) 3-13/1 (కొత్తది) గల జిఐ షీట్ రూఫ్ ప్లింత్ ఏరియా 742.50 చదరపు అడుగులు, ఆర్‌సిసి రూఫ్ హౌస్ ప్లింత్‌తో సహా 885.00 చదరపు అడుగులు, 784.00 చదరపు గజాలు లేదా 655.50 చదరపు మీటర్ల ప్రదేశం తో ఆర్‌సిసి రూఫ్ నివాసిత ఇంటి యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: గ్రామపంచాయత్ రోడ్డు, దక్షిణం: తల్లా మహేందర్ రెడ్డి వ్యవసాయ భూమి, తూర్పు: గాడే యాకయ్య ఇల్లు, పడమర : మార్గం. | రూ. 10,80,000/- ; రూ. 1,08,000/- | 06.05.2026 న ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు | 05.05.2026 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్/ వెబ్‌సైట్ చిరునామా: (https://BidDeal.in and https://www.grihashakti.com/pdf/E-Auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ కర్రీ సాయి రామ్, మొబైల్ నెం.7032999880, ఇ-మెయిల్ : Karri.Sairam@grihashakti.com మరియు శ్రీ నిలోయ్ దేయ్, మొబైల్ నెం.8655619157, ఇ-మెయిల్: niloy.Dey@grihashakti.com కు సంప్రదించవచ్చును.
సం/-
అధీకృత అధికారి
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
ప్రదేశం: వరంగల్, తెలంగాణ
తేది: 15.04.2026

**ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
IKF Home Finance
ఫీనిక్స్-టవర్ 3 చే ఈక్వినాక్స్, 10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లూంబిని అవెన్యూ, రాయిదుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500081

**స్థిరాస్తి కొరకు స్వాధీనత ప్రకటన (అనుబంధము-4) రూల్ 8(1)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపైన ఐకెఎఫ్‌గా పిలువబడుతుంది) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు నోటీసులో తెలిపిన మొత్తం మరియు దానిమీద వడ్డీ సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు (దిగువ తెలిపిన పేర్లు) గా ఉన్న మిమ్మల్ని కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున దిగువ సంతకముదారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4 క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకున్నారని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తితో వ్యవహరించరాదని, సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైన దిగువ తెలిపిన మొత్తానికి మరియు దానిమీద వడ్డీకి "ఐకెఎఫ్" హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా పైన పేర్కొన్న రుణగ్రహీతలను మరియు సాధారణప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు/రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం. LNWRG06923-240007958 1. శ్రీ/శ్రీమతి రాణి రాపర్తి 2. శ్రీ/శ్రీమతి రోహిత్ కుమార్ రాపర్తి 3. శ్రీ/శ్రీమతి రాపర్తి నర్సయ్య అందరి నివాసం: ఇంటి నెం. 2-8-302/11/ఎ, ఎన్‌జిఓ కాలనీ, వడ్డేపల్లి, వరంగల్, తెలంగాణ ఇండియా మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 2-8-302/11/ఎ, రాఘవేంద్ర నగర్, రోడ్ నెం. 4, ఎన్‌జిఓస్ కాలనీ, వడ్డేపల్లి, హన్మకొండ-506370. | రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వరంగల్ ఆర్.ఓ. ఐ పరిధిలో ఉన్న తెలంగాణ, వరంగల్ జిల్లా, హన్మకొండ మం॥, హన్మకొండ గ్రా॥, ఎన్‌జిఓస్ కాలనీలో ఉన్న ఇతర అన్ని అభివృద్ధి పనులు గల 106.44 చ॥గ॥ల విస్తీర్ణము గల గృహము, ఇంటి నెం. 2-8-302/11/ఎ యావదాస్తి. తూర్పు: 12 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 12 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఎన్. రమాదేవి యొక్క గృహము ఇంటి నెం. 2-8-302/12, దక్షిణం: ఎన్. పద్మరాణి యొక్క గృహము ఇంటి నెం. 2-8-302/ఎ. | 20.01.2026 రూ. 11,99,858/- (రూపాయలు పదకొండు లక్షల తొంభై తొమ్మిది వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది మాత్రమే) | 14.04.2026 |
| 2 | రుణ ఖాతా నెం. LNWRG02423-240008349 1. శ్రీ/శ్రీమతి మహేందర్ మద్దోజు 2. శ్రీ/శ్రీమతి శ్రీలత మద్దోజు 3. శ్రీ/శ్రీమతి హరీష్ కాసోజు అందరి నివాసం: ఇంటి నెం. 2-5-1/5-4/2/బి, బీరప్పగడ్డ, వరంగల్, తెలంగాణ, ఇండియా-506167 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 2-5-1/5-4/2/బి, సర్వే నెం. 407/7, బీరప్ప గుడి, జనగాం పట్టణం, మండలం-506167 | నల్గొండ జిల్లా, కేతేపల్లి మం॥, భీమారం గ్రా॥, భీమారం గ్రామపంచాయతీ వద్ద అసెస్‌మెంట్ నెం. 1075, 283.3 చ॥గ॥లు లేదా 236.86 చ॥మీ॥ల విస్తీర్ణముతో డోర్ నెం. 4-17 కలిగిన గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వంగూరి బాలాస్వామి యొక్క ఇల్లు, దక్షిణం: అవిరెండ్ల ధానయ్య యొక్క ఇల్లు, తూర్పు: బజారు, పడమర: బజారు. | 20.01.2026 రూ. 10,59,717.62 (రూపాయలు పది లక్షల యాభై తొమ్మిది వేల ఏడు వందల పదిహేడు మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | 14.04.2026 |

ప్రదేశం: వరంగల్, నల్గొండ, తెలంగాణ
తేది: 14.04.2026
సం/-
అధీకృత అధికారి
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**
ADITYA BIRLA CAPITAL
నమోదిత కార్యాలయం : ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వీరవల్, గుజరాత్- 362266,
కార్పొరేట్ కార్యాలయం: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ సమీపాన, గొరెగావ్ (ఈస్ట్) ముంబయి-400063, మహారాష్ట్ర.

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద.
జాతీయ కంపెనీ లా ట్రిబ్యూనల్-అహ్మదాబాద్ వారి తేది 24.03.2025న జారీచేసిన ఉత్తర్వులను రికార్డు చేసి తేది 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ వారితో విలీనమైనారు అనంతరం SARFAESI చర్యల క్రింద తెలిపిన తనఖా ఆస్తికి సంబంధించిన ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ వారు విలీన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ వారికి బదిలీ చేసినారు.
తదనుగుణముగా ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ABCL) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీ చేసినారు. డిమాండ్ నోటీసు(ల)ను స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందు వలన నోటీసు రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి:
పై వాటికి సంబంధించి సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన ఏవేని వ్రాతపూర్వక/ఇతర పత్రములు మరియు రుణ ఒప్పందంతో చదవబడు చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేదీ వరకు దిగువ కాలం (డి)లో తెలుపబడిన సంబంధిత తేదీల నుండి దిగువ వివరించిన విధముగా తదుపరి వడ్డీతో పాటు వారి సంబంధిత పేర్లకు ఎదురుగా దిగువ సూచించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోగా (ABCL) చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)కు మరొకసారి ఈ నోటీసు ద్వారా కోరడమైనది. రుణం యొక్క తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా దిగువ సెక్యూర్డ్ ఆస్తి(లు) సదరు రుణగ్రహీత ద్వారా ABCLకు తనఖాపెట్టబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)ల పేరు & చిరునామా | డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఏ తేది / రావల్సిన బకాయి మొత్తం | స్థిరాస్తి వివరణ |
|---|---|---|---|
| 1. | 1. మెస్సర్స్ అల్ఫా కార్లు, ప్రొప్రైటర్ మొహమ్మద్ అబ్దుల్ మన్నన్, 19-5-33/ఎ/7, 10 ఫలక్‌నూమా హైదరాబాద్ తెలంగాణ-500064 ఇ-మెయిల్ ఐడి: M.amannamn990@gmall.com ఫోన్: 9908660270 మరియు నంబర్ 19-5-33/ఎ నందిముస్లాయిగూడ, హైదరాబాద్-500064. 2. శ్రీ మొహమ్మద్ అబ్దుల్ మన్నన్, తండ్రి మొహమ్మద్ అబ్దుల్ సత్తార్, 19-5-482/114, నజామ్ నగర్ కిషన్ బాగ్ బ్యాక్ సైడ్ అల్ నూర్ మస్జిద్, బహదూర్‌పురా,హైదరాబాద్ రంగారెడ్డి-500064. ఫోన్: 9908660270 3. శ్రీమతి అష్రఫ్ సుల్తానా, భర్త/ తండ్రి మొహమ్మద్ అబ్దుల్ సత్తార్, 19 482/114, నజామ్ నగర్ కిషన్ బాగ్ వెనుక వైపు అల్ నూర్ మస్జిద్, బహదూర్‌పురా, హైదరాబాద్ రంగారెడ్డి-500064. రుణ ఖాతా నెం. ABHYDSTS000000810946 | 09.04.2026 & 05.04.2026 / Rs. 59,64,910/- as on 07.04.2026 | హైదరాబాద్ నందిముస్లాయిగూడ లోగల 154.25 చ.అ.ల. భూమి విస్తీర్ణంలో ఇంటి నం. 19-5-33/ఎ గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ నం. 19-5-33/ఎ గల ఆస్తి భాగము, పడమర: మున్సిపల్ నం. 19-5-33/ఎ గల ఆస్తి భాగము, ఉత్తరం: పొరుగువారి ఇంటి నం. 19-5-33/ఎ/1, దక్షిణం: 60' వెడల్పు మెయిన్ రోడ్. ప్రస్తుతం ఉన్న నిర్మాణం మరియు భవనము తో పాటు. |
| 2. | 1. మెస్సర్స్ దివా బ్యూటీ కాస్మెటిక్స్, ప్రొప్రైటర్ శ్రీమతి కశ్వి రాజంపేట, 4-7-11/6, ఇందిరా నగర్, నాచారం సర్కిల్ 1 హైదరాబాద్-500076. 2. శ్రీమతి కశ్వీ రాజంపేట, 4-7-11/6, ఇందిరా నగర్, నాచారం, సర్కిల్ 1 హైదరాబాద్-500076. ఇ-మెయిల్ ఐడి: Shaikkashvi@gmail.com మొబైల్ నెం-6305272202. 3. శ్రీ అబ్దుల్ రహీమ్ సయ్యద్, 4-7-11/6, ఇందిరా నగర్, నాచారం, సర్కిల్ 1 హైదరాబాద్-500076. ఇ-మెయిల్ ఐడి: Syedabdul@gmail.com మొబైల్ నెం-9700354547. 4. శ్రీ సయ్యద్ మొహమ్మద్ హయాత్, 4-7-11/6, ఇందిరా నగర్, నాచారం, సర్కిల్ 1, హైదరాబాద్-500076. ఇ-మెయిల్ ఐడి: Mohammedha yath.s@gmail.com మొబైల్ నం-8121509861. రుణ ఖాతా నం. ABHYDSTS000000608220 & ABHYDSTS000000735738 | 09.04.2026 & 05.04.2026 / Rs. 62,00,114/- as on 07.04.2026 | తెలంగాణ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం నాచారం గ్రామం రాఘవేంద్రనగర్ కాలనీ, బ్లాక్ నం. 7 లోగల సర్వే నం. 143, 324 చ.గ.లు లేదా 270.86 చ.మీ.ల. విస్తీర్ణం భూమిలో ప్లాట్ నం. 4 లోని ఇంటి నం. 4-7-9/2/1 (పిటిఐఎన్ నం. 1010400470) గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 3, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగు వారి భూమి. ప్రస్తుతం ఉన్న నిర్మాణం మరియు భవనము తో పాటు. |

చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేది వరకు వెచ్చించిన అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాతో పైన తెలిపిన తేదీగల సంబంధిత డిమాండ్ నోటీసులలో మరింత స్పష్టముగా తెలుపబడిన విధముగా రేటు వంతున తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతో సదరు రుణగ్రహీత పైన తెలిపిన విధముగా (ABCL)కు చెల్లించుటలో విఫలమైనట్లయితే, వ్యయాలు మరియు పరిణామాల మేరకు సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల) నష్టపూచీలపై సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) పై (ABCL)కు వారు ముందుకు సాగుతారు.
(ABCL)కు వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర ద్వారా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) బదిలీ చేయుటకు సదరు చట్టము క్రింద సదరు రుణగ్రహీత/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) నిషేధించబడినారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 లోని 54)లోని సెక్షన్ 13(2) క్రింద దీనిని ఆఖరి నోటీసుగా కూడా గమనించగలరు. వారి పూర్తి నష్టపూచీలు, బాధ్యత & వ్యయాల మేరకు రుణగ్రహీత(ల)కు వ్యతిరేకముగా పైన తెలుపబడిన హక్కులలో అన్నిటిని లేదా ఏదేనిని (ABCL)కు వినియోగించుకుంటుందని తెలియజేయాల్సిన అవసరం లేదు.
ప్రదేశం: హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ,
తేది: 17.04.2026
సం/- అధీకృత అధికారి,
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

# ప్రజల సంక్షేమం అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో ప్రజలకు అవగాహన

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 16 (నినాదం)**

ప్రజల సంక్షేమము అభివృద్దే ప్రభుత్వ జయమని జోగులంబ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పేర్కొన్నారు. గురువారం ఎర్రవల్లి మండల స్థాయి సమావేశంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఎర్రవల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 10 ముఖ్యాంశాలను అజెండాగా తీసుకొని 99 రోజులపాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగిందని, గ్రామ సభలు కూడా పూర్తి చేశామన్నారు. మండల స్థాయి సమావేశాల అనంతరం నియోజకవర్గ స్థాయిలోనూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హెచ్ పివి వ్యాక్సిన్ తో సర్వైకల్ క్యాన్సర్ ను నివారించవచ్చని 14 ఏళ్ల అమ్మాయిల అందరికీ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు రాని వారికి తర్వాత విడతలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పోషణ్ పక్వాడలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల చిన్నారులు, గర్భిణీలకు, బాలింతలకు



పౌష్టికాహారం అందజేస్తున్నందున వినియోగించుకోవాలన్నారు. సర్పంచులు తమ పరిధిలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తుంటే అక్కడి పని తీరు మెరుగుపడుతుందన్నారు. రేషన్ కార్డులు లేని అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని, తొందరగానే ఇవ్వడం జరుగుతుందని నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. రైతులు ఆయిల్ పామ్ పంటలు సాగు వేస్తే లాభసాటిగా ఉంటుందని,రైతులు సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రైతు బీమా తో పాటు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం అర్రైవ్, అలైవ్ వారోత్సవాల్లో రహదారి భద్రతపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాహనదారులు కూడా నిబంధనలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలువురు గర్భిణీలకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య, సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు ఎర్రవల్లి మండల వివిధ శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు తమ ప్రాంత సమస్యలను గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎర్రవల్లి మండల ప్రత్యేక అధికారి సుషిత, తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో మహేష్, సర్పంచ్ అనిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించిన కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 16, (నినాదం):**

ప్రభుత్వం కల్పించే వసతి సదుపాయాలతో మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థిని, విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థినీ, విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బందిని అభినందించారు. గురువారం కలెక్టర్ చాంబర్లో నారాయణపేట, మరియు మక్తల్ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫలితాలలో 100% ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం బాలికల విద్యకు ప్రోత్సాహం అందిస్తున్నదని దానిని అంది పుచ్చుకుని ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని



సూచించారు. నారాయణపేట బాయ్స్ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ లో 95 శాతం ఫలితాలు సాధించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం డబ్ల్యూ ఓ రషీద్, విజిలెన్స్ అధికారులు జమీర్ ఖాన్, మసూద్, జహీర్, నారాయణపేట ప్రిన్సిపాల్ జగదీష్, మక్తల్ బాలికల ప్రిన్సిపల్ ఎలిజబెత్ రాణి ,స్టాఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజాపాలనతో గ్రామాల్లో మార్పు దిశగా దూసుకెళ్తున్న ప్రభుత్వం

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి: కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి... ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు చేరాలి – అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్16: (నినాదం )**

జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల్లో సమగ్ర మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"ను ఖమ్మం జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలకు మంచి స్పందన లభించిందన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పనిచేస్తున్నారని, వారితో సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం పెండింగ్ నిధులను



విడుదల చేసిన నేపథ్యంలో స్థానిక సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా శానిటేషన్, వీధి దీపాల నిర్వహణ, మల్టీ




పర్పస్ వర్కర్ల వేతనాల చెల్లింపులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. జిల్లాకు మంజూరైన సుమారు 16,500 ఇళ్లలో ఇప్పటికే వేల సంఖ్యలో ఇళ్లు పూర్తయ్యాయని, మరెన్నో ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కూసుమంచి మండలంలో మంజూరైన ఇళ్లలో ఇంకా ప్రారంభం కాని ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించా లని సర్పంచులు, స్థానిక నాయకులను ఆదేశించారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు.మండలంలో జూనియర్ కాలేజీ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అదే విధంగా ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రేషన్ కార్డులు, గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, పంటలకు బోనస్, కల్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కూసుమంచి మండలాన్ని ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో ఆదర్శంగా నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో వివిధ శాఖల అధికారు లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 16 (నినాదం)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్, గద్వాల్ నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ కళాశాలల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గద్వాల్ జిల్లా యంత్రాంగం గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన టాపర్లకు ప్రశంసా పత్రాలను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు , గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, మరియు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గార్ల చేతుల మీదుగా విద్యార్థులు ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు నిలవడం గర్వకారణమని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర గ్రామసభలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై చర్చ

**మధిర, ఏప్రిల్ 16 (నినాదం):**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మధిర మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరఫున ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు ప్రజల సమక్షంలో మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంజూరైన అదనపు



తరగతి గదుల నిర్మాణం, మరియు ప్రహరీ గోడ నిర్మాణం గురించి వివరించారు. అలాగే ఉపముఖ్యమంత్రి చొరవతో సైన్స్ విభాగాలు మంజూరు కావడంతో కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, స్థానిక విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. రవీంద్రారెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, కామర్స్ అధ్యాపకురాలు డా. పి సుజాత మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కంటి చూపే సురక్షిత ప్రయాణానికి మూలం

## సురక్షిత ప్రయాణానికి కంటి చూపు ప్రధానం: నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 16 (నినాదం)**

గురువారం నాగర్‌కర్నూల్ పోలీస్ పరేడ్ మైదానంలో 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నిర్వహిస్తున్న అర్రైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్ డ్రైవర్లు, ఇతర వాహనదారులకు కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక పరిణామాలకు దారి తీస్తుందని, కంటి చూపు బాగా ఉంటేనే సురక్షిత ప్రయాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితి కూడా రోడ్డు భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు. కంటి చూపు సరిగా లేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందుకే ఇలాంటి కంటి పరీక్ష శిబిరాలు నిర్వహించడం ఎంతో అవసరమని తెలిపారు. డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని నిరంతరం పరీక్షించుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంటి చూపు ప్రతి ఒక్కరి జీవితంలో



అత్యంత ముఖ్యమని, ముఖ్యంగా వాహనదారులు ప్రతి 6 నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారు కచ్చితంగా కళ్లజోళ్లు ఉపయోగించాలని, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని కోరారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు మీద క్రమశిక్షణ పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించగలమని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా, సురక్షితంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అలాగే వాహనదారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యంత అవసరమని, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, వాహన వేగ నియంత్రణ, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం వంటి ప్రాథమిక భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే ప్రమా



దాలను గణనీయంగా తగ్గించవచ్చని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాల్సిన అవసరాన్ని కూడా జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు.
"అరైవ్–అలైవ్" వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో సురక్షిత ప్రయాణంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని ఆయన చెప్పారు. ప్రతి వ్యక్తి స్వీయ క్రమశిక్షణ పాటిస్తేనే రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణనష్టం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ట్రాన్స్‌పోర్ట్ విభాగ అధికారులు, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు. అధికారులు డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు, భద్రతా ప్రమాణాలపై వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రామేశ్వర్, డి.ఎస్.పి శ్రీనివాసులు, డిఎంహెచ్వో డాక్టర్ రవి నాయక్ ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు .



## యూజీడీ పనులను పర్యవేక్షించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం) :**

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఇంటి నుంచి ఇచ్చే కనెక్షన్ల పనుల్లో వేగం పెంచాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని 24వ డివిజన్ గాయత్రి నగర్ లో గురువారం యు జి డి అనుసంధాన పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట మున్సిపల్ పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో కనెక్షన్ లు ఇస్తున్నారన్నారు. నగరవాసులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అయితే పనులు నాణ్యతతో చేపట్టాలని, ఇంటి యజమానులకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సరైన పద్ధతిలో పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పనులు చేసే బృందాలని పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు ఇపకాయల సుమిత్రా కిషోర్, మఠం పవన్, చింతకాయల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషకాహార పై అవగాహన సదస్సు

**ఖమ్మం, 17 ఏప్రిల్(నినాదం ):**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్లో అంగన్వాడి కేంద్రాల అధ్యాపకులు మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 9వ తారీకు నుండి 23 వరకు జరిగే 8 వ ఎడిషన్ జాతీయ పోషకాహార అవగాహన సదస్సును స్థానిక సారధి నగర్ లో గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు పాల్గొని అవగాహన సదస్సుకు హాజరైన పిల్లలు మహిళలు గర్భిణులను ఉద్దేశించి మాట్లాడుతూపోషణ్ పక్వాడ సదస్సు భారతదేశంలో పోషకాహార లోపాన్ని తగ్గించడానికి గర్భిణీలు బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడానికి మహిళా మరియు శిశు



అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు నిర్వహించే ఒక జాతీయ ఉద్యమమని ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమమే కాకుండా ప్రజల భాగస్వామ్యంతో కూడిన ఒక ఉద్యమమని, నేడు మనమంతా కార్పొరేట్ వ్యాపార దిగ్గజాలు లాభాపేక్షతో అందిస్తున్న ఆహారానికి అలవాటు పడి మన లైఫ్ టైం ను తగ్గించుకుంటున్నామని అన్నారు. ఆరోగ్యకరమైన సాంప్రదాయ ఆహార అలవాట్లను పూర్తిగా మరిచిపోతు దీంతో తక్కువ వయసులోనే శారీరక శక్తిని కోల్పోయి నిస్సాయిలుగా మిగిలిపోతున్నామని అన్నారు.మన లైఫ్ టైం ను పెంచుకునే దిశగా మన ఆరోగ్య అలవాట్లను మార్చుకోవటం మన చేతుల్లోనే ఉందని అన్నారు.దీనికి అవసరమైన ఆరోగ్యాన్నిచ్చే చిరుధాన్యాలను స్వీకరించి మన ఆరోగ్య పరిస్థితిని కాపాడుకోవాలని అన్నారు. సాంప్రదాయ ఆహార అలవాట్లను పాటించాలి, జంక్ ఫుడ్ ను నివారించాలని,అనే నినాదంతో స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో అంగన్వాడి ఉపాధ్యాయులు సుధా, భార్గవి, శ్రీలత, రమా, అరుణ, విజయ శ్రీ మరియు స్థానిక నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, లింగారెడ్డి, రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మోర్తాడ్ లో ప్రజాప్రాలన - ప్రభుత్వ ప్రణాళిక గ్రామసభ సక్సెస్

**ఆర్మూర్, ఏప్రిల్ 16 (నినాదం):**

బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ మండల కార్యాలయాల పక్కనే గల రైతు వేదిక భవనంలో గురువారం రోజున మోర్తాడ్ మండల ప్రత్యేక అధికారి బండారి శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో మండల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, ఆశా వర్కర్లు, కార్యదర్శులు అధిక సంఖ్యలో గ్రామసభకు విచ్చేశారు. ఈ గ్రామ సభలో 27 శాఖల అధికారులు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను, ప్రజా పాలన – ప్రభుత్వ ప్రణాళిక లో భాగంగా పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం



మంజూరు చేసిన నిధులను సైతం గ్రామ సభలో చదివి వినిపించారు. ఆయా గ్రామాల సర్పంచులు గ్రామసభలో గ్రామాలలో గల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పలు సమస్యలపై విచ్చేసిన బాధితుల వినతి పత్రాలు సైతం మండల అధికారులు తీసుకోవడం




జరిగింది. ఈ గ్రామసభలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి తిరుమల, తాసిల్దార్ చిలుక కృష్ణ, వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పథకాలను వివరించారు. మోర్తాడ్ లో మండల అధికారులు నిర్వహించిన గ్రామసభ విజయవంతం అయింది.

# తెలంగాణ మోడల్ స్కూల్ నిర్మాణ పనుల పరిశీలన

## ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు ఒకే చోట విద్య

### నాణ్యత, గడువు పాటిస్తూ మోడల్ స్కూల్ నిర్మాణం పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్

**కల్వకుర్తి ఏప్రిల్ 16 (నినాదం)**

వంగూరు మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ పబ్లిక్ మోడల్ స్కూల్ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ స్థలాన్ని సందర్శించి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రీ–ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను ఒకే చోట అందించే విధంగా ఆధునిక సదుపాయాలతో తెలంగాణ మోడల్ స్కూల్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు ప్రీ–ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు సమగ్ర విద్య అందుబాటులోకి వస్తుందని చెప్పారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని డైనింగ్ హాల్, కిచెన్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, విశాలమైన తరగతి గదులు, మరుగుదొడ్లు, బాత్రూములు, ఆట స్థలం వంటి అన్ని ఆధునిక సౌకర్యాలను ఏర్పాటు



చేస్తున్నట్లు వివరించారు. పాఠశాల భవనం నిర్మాణం వేగవంతంగా కొనసాగుతున్నప్పటికీ, పనుల్లో నాణ్యతకు ఎలాంటి లోపం రాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పాఠశాల భవనం బలంగా, సురక్షితంగా ఉండేలా నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. అలాగే, తరగతి గదులు, ప్రయోగశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం, విద్యుత్ సౌకర్యాలు వంటి మౌలిక వసతులు సమగ్రంగా ఏర్పాటు చేయాలని,పనులు నిర్దేశిత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవా



లని కలెక్టర్ ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ఎక్కడైనా ఆలస్యం గమనించినట్లయితే తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ఇక పాఠశాల నిర్మాణం పూర్తయిన తర్వాత ఈ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం లభిస్తుందని, ప్రభుత్వ విద్యా ప్రమాణాలు మరింత పెరుగుతాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వెలాసిటీ కళాశాల విద్యార్థుల మెరుగైన ఫలితాలు

## ప్రతిభకు పట్టం కట్టిన వెలాసిటీ... రాష్ట్ర స్థాయిలో మెరుపులు!

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం)**

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఖమ్మం వెలాసిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుతూ అద్భుత ఫలితాలు సాధించారు. అన్ని విభాగాల్లోనూ అత్యుత్తమ మార్కులు సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు. పలువురు విద్యార్థులు స్టేట్ ఫస్ట్ ర్యాంక్ స్థాయి మార్కులు సాధించడం విశేషంగా నిలిచింది.
సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో బి.3 996/1000 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారు. అదే విభాగంలో పి.6 994, ఎస్.కె 992, ఏ.2 991, ఏ 990, టి.25 984 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. బైపీసీ విభాగంలో వి. చాందిని 910 మార్కులు సాధించగా, సీఈసీ గ్రూపులో ఆర్. శిరీష 956 మార్కులు సాధించి తమ సత్తాను చాటారు.జూనియర్ ఇంటర్‌లో కూడా వెలాసిటీ విద్యార్థులు అదే జోరు కొనసాగించారు. ఎంపీసీ విభాగంలో బి. నాగ పావని



467/470 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా, ఎన్. తేజస్ వర్మ 465, పి 463, ఎండీ 461 మార్కులు సాధించి అగ్రస్థానాల్లో నిలిచారు. బైపీసీ విభాగంలో ఎస్. జెస్సికా 420/440 మార్కులు సాధించగా, సీఈసీ గ్రూపులో ఎన్. లయ 483/500 మార్కులతో మంచి ఫలితాలు నమోదు చేశారు.
ఈ ఫలితాలపై కళాశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా అకాడమిక్ డీన్ మహ్మద్ యాకూబ్ మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ, అధ్యాపకుల కృషి వల్లే ఈ విజయాలు సాధించామని తెలిపారు. సెక్రటరీ & కరస్పాం



డెంట్ మల్లోలు రవి మాట్లాడుతూ... "విద్యార్థుల కృషి, అధ్యాపకుల నిబద్ధత వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని నాణ్యమైన విద్యను అందిస్తూ రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విజయంపై హర్షం వ్యక్తం చేశారు. మొత్తంగా వెలాసిటీ జూనియర్ కళాశాల మరోసారి ఖమ్మం జిల్లాలో విద్యా ప్రస్థానంలో తన ప్రత్యేకతను చాటుకుంటూ ప్రతిభకు మారుపేరుగా నిలిచింది.

# సర్పంచ్ వాట్సాప్ 'స్టేటస్'.. బాధితులకు 'భరోసా'

మానవత్వాన్ని చాటుకుంటున్న పందిళ్ళ గ్రామస్తులు

సాంకేతికతతో సామాజిక సేవ
వాట్సాప్ స్టేటస్ ద్వారా నిధుల సేకరణ
సర్పంచ్ తోడేటి రమేష్ వ్యక్తిగత చొరవ: కుటుంబంలో ఎవ్వరు చనిపోయిన 50 కిలోల బియ్యం సాయం

నిరుపేద కుటుంబాలకు రూ. 5000 తక్షణ ఆర్థిక సహాయం

కులమతాలకు అతీతంగా ఏకమవుతున్న పందిళ్ళ గ్రామస్తులు

బాధితులకు అండగా నిలుస్తున్న పందిళ్ళ గ్రామ సర్పంచ్ పై "నినాదం" స్పెషల్ స్టోరీ



**హుస్నాబాద్ ఏప్రిల్ 16 ( నినాదం)**

ఆపదలో ఉన్నామన్నా, కష్టాల్లో ఉన్నామన్నా మేమున్నామంటూ ముందుకు వస్తూ హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామస్తులు మానవత్వానికి అసలైన అర్థాన్ని ఇస్తున్నారు. సమాజంలో మానవ సంబంధాలు మంటగలిసిపోతున్న ఈ రోజుల్లో ఈ గ్రామస్తులు చూపుతున్న ఉదారత అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామంలో ఎవరైనా పేదవారు మరణించినా లేదా ప్రమాదానికి గురై ఆసుపత్రి పాలైనా, ఆ విషాద సమాచారాన్ని గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ తన వాట్సాప్ స్టేటస్ ద్వారా తెలియజేయడమే ఆలస్యం.. గ్రామస్తులతో పాటు హైదరాబాద్ వంటి ఇతర ప్రాంతాల్లో ఉన్న ఆయన మిత్రులు సైతం అద్భుతంగా స్పందిస్తున్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని డిజిటల్ మాధ్యమాల ద్వారా సర్పంచ్ నంబర్‌కు పంపిస్తున్నారు. సర్పంచ్ రమేష్ కూడా మానవతా దృక్పథంతో వ్యక్తిగతంగా ప్రతి మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయడంతో పాటు, నిరుపేద కుటుంబాలకు రూ. 5000 తక్షణ ఆర్థిక సాయాన్ని అందిస్తూ అండగా నిలుస్తున్నారు. ఇలా నిమిషాల వ్యవధిలోనే సేకరించిన మొత్తాన్ని తక్షణమే బాధిత కుటుంబ సభ్యులకు అందజేస్తూ సర్పంచ్ వారి కన్నీళ్లను తుడుస్తున్నారు. ముఖ్యంగా నిరుపేదల దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పుడు గ్రామస్తులే బాధ్యత తీసుకుని అంతిమయాత్రను గౌరవప్రదంగా నిర్వహిస్తున్నారు. సాంకేతికతను సామాజిక సేవ కోసం వాడుతూ, ఒకరి కష్టాన్ని తమ కష్టంగా భావించే ఈ సేవా సంస్కృతి పట్ల హుస్నాబాద్ మండల వ్యాప్తంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





**గ్రామస్తుల ఉదారతకు సర్పంచ్ తోడేటి రమేష్ కృతజ్ఞతలు**

పందిళ్ళ: తమ గ్రామంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న పందిళ్ళ గ్రామస్తుల సేవా దృక్పథం పట్ల సర్పంచ్ తోడేటి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న ఒక కుటుంబానికి సాయం చేయాలనే ఉద్దేశంతో తాను పెట్టే ఒక్క వాట్సాప్ స్టేటస్‌కు స్పందించి, నిమిషాల వ్యవధిలోనే ఆర్థిక సాయం అందిస్తున్న గ్రామస్తులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకు రావడం మన గ్రామ ఐక్యతకు నిదర్శనమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా గ్రామంలో ఉండేవారే కాకుండా, హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాల్లో ఉంటున్న తన మిత్రులు సైతం వాట్సాప్ స్టేటస్ చూడగానే వెంటనే స్పందిస్తూ, బాధితులకు తమ వంతు సహాయాన్ని అందిస్తుండటం పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డిజిటల్ మాధ్యమాల ద్వారా అందుతున్న ఈ చిన్న సాయం బాధితులకు కొండంత ఆసరాగా మారుతోందని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పందిళ్ళ గ్రామం ఒక కుటుంబంలా కలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఆసరాగా నిలిచే ఈ వినూత్న సేవా సంస్కృతిని ఇలాగే ముందుకు తీసుకెళ్దామని సర్పంచ్ రమేష్ పిలుపునిచ్చారు.



## వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వెంటనే ప్రారంభించండి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం)**

రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి తన చాంబర్లో రబీ సీజన్ లో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి వరి పంటలు కోతలదశకు చేరుకున్నాయని, రైతులు పంట కోసిన వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభించే విధంగా వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సీజన్ లో దాదాపు 3.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రానున్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. కాబట్టి వెంటనే ముందుగా కోతకు వచ్చే మండలాల్లో వెంటనే ఐకెపి, పిఏసిఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో బరువు కొలిచే యంత్రాలు, తేమయంత్రాలు, గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా వరి ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులకి కేంద్రాల్లో తాగునీరు, నీడ సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కేంద్రాల నిర్వహకులకు ఇంకా ఎవరికైనా శిక్షణ ఇవ్వకుంటే వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమైన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు వేగంగా చేసే విధంగా నిర్వాహకులకు సూచనలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఏమైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఇక ధాన్యాన్ని నిలువ చేయడానికి గోదాములను సిద్ధం చేయాలని మార్కెటింగ్ అధికారికి సూచించారు. మిల్లర్లకు సంబంధించి వరి ధాన్యం కేటాయింపులు కచ్చితంగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించిన వారికి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డి సి ఓ రాణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## దుకాణాల కోసం దరఖాస్తులు చేసుకోండి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం)**

వనపర్తి టౌన్‌లోని ఇంటిగ్రేటెడ్మా ర్కెట్‌లో ఉన్న దుకాణాలు, సూపర్ మార్కెట్, బ్యాంక్వెట్ హాల్ లను పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా కేటాయించనున్నట్లు, ఆసక్తి గలవారు నిర్దేశిత గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు. ఈ లాటరీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో మొత్తం 32 షాపులు అందుబాటులో ఉండగా, బ్యాంక్, సూపర్ మార్కెట్‌తో పాటు ఫస్ట్ ఫ్లోర్‌లో బ్యాంక్వెట్ హాల్ కూడా లాటరి ద్వారా కేటాయించనున్నట్లు తెలిపారు.దరఖాస్తుల స్వీకరణకు చివరి గడువు 18-04-2026 సాయంత్రం 5.00 గంటల వరకుగా నిర్ణయించబడిందని, దరఖాస్తు ఫారం పొందడానికి ఫీజు రూ.2,500 గా నిర్ణయించడం జరిగిందని చెప్పారు. దరఖాస్తు ఫారం పొంది అప్లై చేసుకునేవారు దరఖాస్తు ఫారంతో పాటు నిర్దేశిత డీడీ ని కూడా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.దుకాణాలకు రూ.15,000 గా ఉండగా, బ్యాంక్వెట్ హాల్‌కు ఈఎండీ రూ.50,000, బ్యాంక్ & సూపర్ మార్కెట్‌కు ఈఎండీ రూ.25,000 గా నిర్ణయించామని వివరించారు. లాటరీ నిర్వహణ తేదీ 21-04-2026 ఉదయం 11.00 గంటలకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రాంగణంలో ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. డిమాండ్ డ్రాఫ్ట్ సెక్రెటరీ, ఏఎంసి, వనపర్తి టౌన్ పేరున తీసుకుని రావాలని, షాపుల కేటాయింపు 32 షాపులలో జనరల్ కేటగిరి 16 షాపులు, బి.సి కేటగిరి 8 షాపులు, యస్.సి.కేటగిరి 5 షాపులు, యస్.టి కేటగిరి 2 షాపులు, పి.హెచ్.సీ కేటగిరి1 మొత్తం 32 షాపులు ఉన్నాయని, లాటరీ పద్ధతి ద్వారా జరపడం జరుగుతుందని, కేటాయింపులో నిబంధనలు, షరతులు ఇతర వివరముల కొరకు కార్యాలయపు పనివేలలో నేరుగా కాని లేదా సెల్ నెంబర్లు 7330733292, 7893633678 కు ఫోన్ చేసి తెలుసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

## తెలంగాణపై అవమానకర వ్యాఖ్యలు సరికాదు

బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై ఆకునూరి సుప్రియ ఫైర్

**కొత్తగూడెం, ఏప్రిల్ 16(నినాదం)**



పార్లమెంట్ వేదికగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలపై 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, కోట్లాది ప్రజల భావోద్వేగాలను అవమానించేలా ఉన్నాయని ఆమె మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం సాధారణ రాజకీయ నిర్ణయం కాదని, ఇది దశాబ్దాల పాటు సాగిన ప్రజా ఉద్యమం, వేలాది మంది యువత త్యాగాల ఫలితమని సుప్రియ గుర్తు చేశారు. అలాంటి చారిత్రాత్మక ఉద్యమాన్ని దేశ విభజనతో పోల్చడం అనేది అవగాహన లేమి గానీ, లేదా తెలంగాణపై ద్వేషభావం గానీ అని ఆమె విమర్శించారు. ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి, పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమని, దేశ సమైక్యతను దెబ్బతీసే ప్రమాదం ఉందని సుప్రియ హెచ్చరించారు. ప్రజల భావాలను గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి కర్తవ్యమని ఆమె పేర్కొన్నారు. తేజస్వి సూర్య వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని యావత్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆకునూరి సుప్రియ గట్టిగా డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజాస్వామ్యపరమైన ఉద్యమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు. తెలంగాణ గౌరవాన్ని కించపరిచే ఎలాంటి వ్యాఖ్యలైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామని, రాష్ట్ర గౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఆమె స్పష్టం చేశారు.

## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

విద్యార్థుల సంక్షేమమే ప్రాధాన్యం: జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్





**కల్వకుర్తి ఏప్రిల్ 16 (నినాదం)**

కల్వకుర్తి పట్టణంలోని జేపీ నగర్‌లో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్ పాఠశాల పరిస్థితులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను సమగ్రంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్ పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని జిల్లా విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్వహణ, హాస్టల్ వసతులు వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను సూచించారు. తనిఖీ సందర్భంగా పాఠశాలలో నిల్వ ఉంచిన బియ్యం, గుడ్లు, కూరగాయలు వంటి ఆహార సరుకులను కలెక్టర్ పరిశీలించారు. అలాగే తరగతి గదులు, పరిశుభ్రత పరిస్థితులు, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యా ప్రమాణాలు, బోధన విధానంపై కూడా ఆరా తీశారు. ఉపాధ్యాయులతో మాట్లాడి బోధన నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించారు.తనిఖీ అనంతరం కలెక్టర్ భోజనశాలకు వెళ్లి విద్యార్థులతో కలిసి కూర్చొని మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, రుచి, పరిమాణం వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ఇదే నాణ్యతను కొనసాగించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. చదువుపై దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలల నిర్వహణపై అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు తగిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి, కల్వకుర్తి తాహసిల్దార్ ఇబ్రహీం, పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

## ఉన్నత చదువులతోనే ఉజ్వల భవిష్యత్తు

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన సభ

పాల్గొన్న జిల్లా కలెక్టర్, గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 16( నినాదం)**



జిల్లా విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆధ్వర్యంలో గురువారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను చాటిన జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడుతో కలిసి ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులతోపాటు కేజీబీవీ, గురుకుల విద్యాలయాల్లోనూ చదివి టాపర్లుగా నిలిచిన సుమారు 125 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో జిల్లా మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు, కళాశాలల యాజమాన్యాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ తర్వాత ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, వైద్య వృత్తిలోనూ రాణించి జిల్లాలోనే తమ సేవలందించాల్సిందిగా కలెక్టర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గద్వాలలో అడ్వాన్స్ టెక్నాలజీ స్కిల్ సెంటర్ ద్వారా వివిధ అంశాల్లో నైపుణ్యాలు ఇస్తున్నందున యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం 2026-2027 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలలోనూ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తోందన్నారు. కేటి దొడ్డి వద్ద రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని, నియోజకవర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను కూడా ఏర్పాటు చేస్తుండడంతో విద్యాపరంగా ముందుకెళ్లేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో వెనుకబడ్డ మన జిల్లాలో ఈ ఏడాది ఇంటర్లో మంచి ఫలితాలు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంజినీరింగ్, మెడిసిన్ కోర్సులే కాక బిబిఏ వంటి కోర్సులు కూడా చదవాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ జిల్లాలో అనేక విద్యాసంస్థలను నెలకొల్పడం జరుగుతోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో మన జిల్లా ఈ ఏడాది రాష్ట్రంలో ద్వితీయ సంవత్సరంలో 14వ స్థానం, ప్రథమ సంవత్సరంలో 18వ స్థానం చేరుకుని ప్రతిభ చాటడం జరిగిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులోనూ ఇలాగే చదివి తమ తల్లిదండ్రులకు, గురువులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చదువుతోనే ఎవరైనా సరే ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, కళాశాలలకు ముఖ్య అతిథులు ప్రశంసా పత్రాలు అందజేశారు. అంతకుముందు పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్ సిఓ శ్రీనివాసులు, డిఐఈఓ హృదయ రాజ్, వివిధ కళాశాలల ప్రధానాచార్యులు, అధ్యాపకులు, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరవేయడమే ప్రజాపాలన

గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి

ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం మండల సభల ప్రధాన ఉద్దేశం.

మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**కొల్చారం ఏప్రిల్ 16 ( నినాదం )**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మెదక్ జిల్లా కొల్చారం మండలం లో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, జయ జయ హే తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మండల సమావేశంలో లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రాధాన్యంగా పరిగణించి, నిర్ణీత కాలంలో పరిష్కారం చూపించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఎదురవుతున్న తాగునీరు, రహదారులు, విద్యుత్, ఇతర మౌలిక వసతుల సమస్యలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, శిక్షణలు అందిస్తూ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలో గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో పాటు, ప్రతి ఇంటికి అవగాహన కల్పించే బాధ్యత సర్పంచ్‌లపై ఉందన్నారు. ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలపై రైతులకు ప్రోత్సాహం కల్పించి, వ్యవసాయ రంగ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు.అనంతరం మండల సమాఖ్య సభ్యురాలు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ అభివృద్ధిలో సంఘాల పాత్ర గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో మహిళలు ఆర్థికంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమకు స్థిరమైన నివాసం కలగడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇంతకాలం ఎదుర్కొన్న గృహ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని, తమ కుటుంబాలకు భద్రతతో కూడిన జీవనం అందిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తమలాంటి పేదలకు ఇల్లు కల్పించడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సంబంధిత అధికారులు పథకం అమలులో పారదర్శకతను పాటిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసాచారి ప్రత్యేక అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, ఎంపీడీవో, రఫీక్ ఉన్నిసా బేగం సర్పంచ్ D. శేఖర్,.వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఐ&పిఆర్ సి.హెచ్.ప్రియాంకను కలిసిన కల్వకుర్తి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు

**కల్వకుర్తి ఏప్రిల్ 16 (నినాదం)**



హైదరాబాద్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల ఐ&పిఆర్ శాఖ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్.ప్రియాంక ఐఏఎస్ ని కల్వకుర్తి ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు.కల్వకుర్తి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు,కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రస్తుతం ఆరు మండలాలు ఉండగా అందులో నాలుగు కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి, ఆమనగల్ మండలాలు రంగారెడ్డి జిల్లాలో మిగతా రెండు కల్వకుర్తి , వెల్దండ మండలాలు నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్నవి, ఈ మండలాలతో పాటు అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు,చారకొండ మండలాలు, జడ్చర్ల నియోజకవర్గంలోని ఉరుకొండ మండలం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని వస్తాయి .అయితే ఎలక్ట్రానిక్ మీడియా అక్రిడిటేషన్-2026 వెబ్ సైట్ ఆన్లైన్ చేసుకునే విధానంలో కల్వకుర్తి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లాలో ఆప్షన్ చూపించడంతో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు ఆర్టీసీ ఉచిత బస్సు పాస్ సౌకర్యం కేవలం రంగారెడ్డి జిల్లా వరకే వర్తిస్తుంది, నాగర్ కర్నూల్ జిల్లాలో వర్తించదు,కాబట్టి కల్వకుర్తి నియోజకవర్గం రంగారెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లాలలో ఉండడంతో పాటు వంగూరు మండలం అచ్చంపేట నియోజకవర్గంలో, ఊరుకొండ మండలం జడ్చర్ల నియోజకవర్గంలో ఉండడంతో రంగారెడ్డి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలలో ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించగలరని కోరగా ప్రత్యేక కమిషనర్ సి.హెచ్.ప్రియాంక సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కోటేశ్వర్, తస్లీమొద్దిన్, యూసుఫ్ బాబా, అశోక్, హాసన్, పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో మోసం.. న్యాయం కోసం ప్రాణాలకే తెగించిన యువతి


పెబ్బేరు ఘటనపై ప్రత్యేక కథనం

**పెబ్బేరు ఏప్రిల్ 16 (నినాదం):**

పెబ్బేరు ప్రాంతంలో వెలుగులోకి వచ్చిన ఓ ప్రేమ మోసం కేసు ప్రస్తుతం సామాజికంగా, చట్టపరంగా చర్చనీయాంశంగా మారింది. పెళ్లి చేసుకుంటాను అని నమ్మించి యువతిని మోసం చేసిన యువకుడు, చివరకు మరో యువతిని వివాహం చేసుకోవడంతో బాధితురాలి జీవితం విషాదంలోకి నెట్టబడింది. ఘటన వివరాలు పెబ్బేరు కు చెందిన యువకుడు, యువతిని ప్రేమిస్తున్నానని నమ్మించి 2021 సంవత్సరం నుండి ఆమెతో సన్నిహిత సంబంధం కొనసాగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పెళ్లి చేసుకుంటానని మాటిచ్చినప్పటికీ, తర్వాత మాట తప్పి మరో యువతిని వివాహం చేసుకున్నాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా, గత నెల 13వ తేదీన కేసు నమోదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టి, 15-04-2026 నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు.

**బాధితురాలి ఆత్మహత్యాయత్నం**

న్యాయం కోసం పోరాడుతున్న సమయంలోనే, మానసిక వేదన తట్టుకోలేక బాధితురాలు ఈ నెల 10వ తేదీన ఆత్మహత్యకు యత్నించింది. ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటన బాధితురాలి మానసిక పరిస్థితిని, ఆమె ఎదుర్కొంటున్న ఒత్తిడిని స్పష్టంగా చూపిస్తుంది. ప్రశ్నలు లేవనెత్తుతున్న సంఘటన ఈ ఘటనతో పలు కీలక ప్రశ్నలు తలెత్తుతున్నాయి ప్రేమ పేరుతో మోసం చేసిన వారికి సరైన శిక్ష పడుతుందా? బాధితురాలికి నిజంగా న్యాయం జరుగుతుందా? చట్టం ముందు ఇలాంటి యువతుల భవిష్యత్తు ఎలా ఉంటుంది? చట్టపరమైన దృక్కోణం పెళ్లి చేస్తానని నమ్మించి శారీరక సంబంధం పెట్టుకోవడం, తర్వాత మోసం చేయడం వంటి కేసుల్లో భారతీయ చట్టం కఠినంగా వ్యవహరిస్తోంది. ఇలాంటి కేసులు సాధారణంగా మోసం (చీటింగ్). బలవంతపు శారీరక దోపిడి (రేప్ అండర్ ఫాల్స్ ప్రామిస్ ఆఫ్ మ్యారేజ్ - పరిస్థితులపై ఆధారపడి) అనే కోణాల్లో నమోదు అవుతాయి. కోర్టు విచారణలో సాక్ష్యాధారాలు బలంగా ఉంటే నిందితుడికి శిక్ష పడే అవకాశం ఉంది. సమాజానికి సందేశం ఈ సంఘటన ఒక్క యువతి కథ మాత్రమే కాదు. ప్రేమ పేరుతో మోసపోతున్న అనేక యువతుల పరిస్థితికి ఇది ప్రతిబింబం. నమ్మకం, భావోద్వేగాలు, భవిష్యత్తు మొత్తం ఒకేసారి కోల్పోయినప్పుడు, బాధితురాలు ఎదుర్కొనే మానసిక వేదన అపారమైనది. ప్రస్తుతం కేసు న్యాయస్థానంలో కొనసాగుతోంది. నిందితుడు జైలులో ఉండగా, బాధితురాలు న్యాయం కోసం ఎదురుచూస్తోంది. సమాజంలో ఇప్పుడు ఒకే ఒక్క ప్రశ్న యువతి జీవితానికి న్యాయం ఎక్కడ? ఈ కేసు తీర్పు కేవలం ఒక వ్యక్తికి సంబంధించినది కాదు. ప్రేమలో మోసపోయిన ప్రతి యువతి భవిష్యత్తును ప్రభావితం చేసే తీర్పు అవుతుంది. చట్టపరంగా చూస్తే, పెళ్లి చేసుకుంటాను అన్ని నమ్మించి మోసం చేయడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ ఘటనలో యువకుడిపై మోసం, నమ్మకద్రోహం వంటి కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో “న్యాయం ఎవరికీ?” అనే ప్రశ్న చర్చనీయాంశమైంది. మొదటి యువతికి న్యాయం చేయాల్సిన అవసరం ఉన్నట్లే, రెండో యువతి భవిష్యత్తును కూడా పరిరక్షించాల్సిన బాధ్యత సమాజంపై ఉంది. ప్రేమ పేరుతో జరిగే ఇలాంటి మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. యువత జాగ్రత్తగా ఉండాలని, కుటుంబ సభ్యులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



# చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా?

సంపాదకీయం

అంబేద్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే..పార్లమెంటులో మహిళా బిల్లు, డీలి డిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేద్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్ధాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మండి మాత్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు,విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు. కాంగ్రెస్‌లో వారి పరి వారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ ఇలా చెప్పకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్టసభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజా నుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది. మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్దతి పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ధ ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగు తాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకు వెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశా లను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే..2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకె క్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజ నను 2029 సార్వత్రిక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తు గడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు. అలాగే కొందరి నియోజకవర్గాలు గల్లంతవుతాయి. అయితే మహిళలకు ఎప్పుడో చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాల్సి ఉంది. మహిళలు అభివ◻ద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిద ర్శనంగా నిలుస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అను గుణమైనది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభి ప్రాయం ఉన్నా, డీ లిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని సభలో సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. అయితే అలా చేయకుంటే ఇప్పుడున్న సీట్లతోనే మహిళలకు సీట్లు సర్దుబాటు చేయడానికి ఏ రాజకీయ పార్టీ సిద్ధంగా లేదు. ఇదంతా ఒక ఎత్తయితే చట్టసభలో సభ్యుల పదవీకాలాన్ని నిర్దేశించాలి. ఎన్ని పర్యాయాలు ఎంపిలుగా ఉండాలో, ఎమ్మెల్యేలుగా ఉండాలో నిర్ణయించాలి. కొందరే నిరంతరా యంగా చట్టసభలకు పరిమితం అయ్యే విధానం పోవాలి. ఇది జరిగితే తప్ప భారత ప్రజాస్వామ్యానికి అర్థం లేదు.

# మహిళా బిల్లుపై ఎంఐఎం అక్కసు

### ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచిపెట్టే బిల్లు : ఎంపి అసదుద్దీన్

**న్యూఢిల్లీ :**

పార్లమెంట్ సమావేశాల్లో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గ పునర్విభజన బిల్లుపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ చర్చను ప్రారంభించారు. అయితే.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యతిరేకించారు. మహిళా బిల్లుకు నిరసనగా సాహిర్ లుధియాన్వి రాసిన ఓ కవితను లోక్‌సభా ముఖంగా చదివి వ్యతిరేకించారు. ఈ బిల్లు సమాఖ్య వాద ఉల్లంఘన కిందకు వస్తుందని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొంటూ.. దీనిని సభలో ప్రవేశపెట్టడాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు. ఈ చర్య మహిళా రిజర్వేషన్‌కు సంబంధించినది కాదని, ఇది ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు ఈ బిల్లు మరింత అధికారాన్ని ఇస్తుందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అరికడుతుందని ఒవైసీ వాదించారు.

### పార్లమెంట్ ఆమోదంతోనే

# తెలంగాణ ఏర్పాటు

### తేజస్విది మిడిమిడి జ్ఞానం అంటూ సింగిరెడ్డి విమర్శలు

హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను బీఆరఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్`భారత్ విభజనతో పోల్చడం దుర్మార్గమని విమర్శించారు. భారత రాజ్యాంగానికి లోబడి, పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమని స్పష్టం చేశారు. దశాబ్దాల పోరాటం ఫలితంగా తెలంగాణ సాక్షాత్కరించిందని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. మిడిమిడి జ్ఞానం, అవగాహన లోపంతో బీజేపీ ఎంపీలు తెలంగాణ ఏర్పాటు విOద అవాకులు చెవాకులు పేలుతున్నారని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు పక్రియపై బీజేపీ దాడి చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు.. తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ విభజన విషయంలో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య, బీజేపీ పార్టీ క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. మరోవైపు.. తెలంగాణపై తేజస్వి సూర్య దాడిని బీఆరఎస్ కూడా ఖండించింది. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగానికి అవమానం జరిగిందని ఈ సందర్భంగా బీఆరఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. తెలంగాణ ఎంపీలకు పౌరుషం ఉందా అని ప్రశ్నిస్తూ.. రాష్టాన్ని◻ అవమానిస్తుంటే ఢిల్లీలో ఊడిగం చేస్తున్నారా అని మండిపడ్డారు. 'ఢిల్లీలో డప్పు కొట్టే ఎంపీలకు తెలంగాణ ఆత్మగౌరవం పట్టదా? తేజస్వి సూర్య అజ్ఞానసూర్యుడు. బలిదానాల చరిత్ర తెలంగాణ.. అది నీ బుర్రకెక్కితేనే నోరు తెరువు. మొరిగే ఎంపీలని ఆపండి.. లేదంటే తెలంగాణ గడ్డపై బీజేపీకి అడుగుపెట్టే అర్హత లేదు' అని సూర్య ప్రసంగంపై ఘాటుగా స్పందించారు. అటు.. బీఆరఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా ఎంపీ తేజస్వి వ్యాఖ్యలపై మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా అవమానం జరిగిందని.. తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ సూర్య క్షమాపణలు చెప్పాలని హరీశ్ డిమాండ్ చేశారు.

# నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

### రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత

### భానుడి భగభగలతోఇంటికే పరిమితం అయిన జనం

### పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

**హైదరాబాద్, నినాదం:**

ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న వాతావరణం చోటు చేసుకుంది. కొన్నిచోట్ల అకాల వర్షాలు, పలుచోట్ల వడగళ్ల వర్షం, చూసాం. ఇప్పుడు ఉన్నట్టుండి వడగాడ్పులు చప్పుడు వింటున్నాం. భానుడి భగభగలతో జనం మిట్ట మధ్యాహ్నం బయటకు వెళ్ళ లేక ఉన్న చోటనే ఇంట్లోనో, కార్యాలయంలోనో ఉండిపోతు న్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలకు వాతావ రణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతు న్నాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలోఉ మ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎండ వేడిమి నుండి తట్టు కోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ప్రత్యేక వాతా వరణం చూస్తామని ఈ కారణంగా కొన్ని కఠి నమైన పరిస్థితులు ఎదురవుతా యని వాతావ రణ శాఖ అలర్ట్ చేసింది. వడగాలులు సాధారణ రోజుల కన్నా ఎక్కువ ప్రభావం చూపుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతమైన కోస్తా జిల్లాల్లో వడగాలు పలు ప్రభావం నుంచి బయటపడే ఆలోచన చేయాల్సి ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట◻ల్లో కనీసం ఐదుగురు వడగాల్పులకు మ◻తి చెందినట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రత 45 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు అత్యధిక వేడిమి ఉంటుందనే హెచ్చరికల నేపథ్యంలో డాక్టర్లు, శాస్త్రజ్ఞులు సైతం మానవ సహిత జీవజాలాన్ని, జంతు జాలాన్ని వేడివాతావరణంలో ఎలా రక్షించుకోవాలో, సూచిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఎవరూ బయటకు వెళ్లకూడదని వాతావరణ శాఖ హెచ్చరించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉక్కపోత అధికం గా ఉంటుందని, గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వల్ల వడ దెబ్బ తగిలే అవకాశం ఉంది. వేసవి ఉష్ణోగ్ర తలు 35డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉన్నప్పుడు బయట ఎక్కువసేపు తిరిగే వారిలో డీహైడ్రేషన్, తలనొప్పి, తల తిరగడం వంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఎండల ధాటి 40`45 డిగ్రీలకు చేరుకుంటే, ప్రమాద స్థాయి మరింతగా పెరు గుతుంది. గడచిన పదేళ్లలో తెలుగు రాష్ట◻ల్లో సగటు గరిష్టఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి. విజయవాడ, కర్నూలు, రామగుండం, భద్రాచలం వంటి కొన్ని ప్రాంతాల్లో వేసవి సగటు గరిష్ఠ ఉష్ణోగ్ర తలు 45`47డిగ్రీల వరకు కూడా నమోదవుతు న్నాయి. అందువల్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను తాకినప్పటి నుంచి తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించడం మంచిది. ఎల్నినో కాస్త ముందే పలుకరించినా భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహా సముద్రం వేడెక్కుతుంది. చివరి సరిగా ఎల్నినో పరిస్థితులు 2023లో ఏర్పడ్డాయి. ఈ ఏడాదిరుతుపవనాల సమయంలో అత్యల్ప వర్షపాతం నమోదవు తుందని వాతావరణశాఖ చెబుతోంది. ఎల్నినో ప్రభావంతో దేశంలో నీటి వనరులకు కొరత ఏర్పడుతుంది.



# విపక్షాల ఐక్యతకు పరీక్షా కాలం

### మహిళా బిల్లుపై పరస్పర విరుద్ధ వాదనలు

### ఎన్నికల ప్రచారంలో బిజీగా టిఎంసి

**న్యూఢిల్లీ, నినాదం:**

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల నేపథ్యంలో విపక్ష కూటమిలో విభేదాలు బయటప డుతున్నట్టు తెలుస్తోంది. అలాగే వారి మధ్య ఐక్యత లేదని స్పష్టం అవుతోంది. బిల్లును వ్యతిరేకిస్తే తమకు పుట్టగతులు ఉండవన్న భయం కూడా వారిని వెన్నాడుతోంది. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లులపై ఓటింగ్‌కు ముందు జరిగిన సమావేశంలో వివిధ పార్టీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడమే దీనికి కారణం. కేంద్రం తీసుకొస్తున్న ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, అసెంబ్లీలలో మహిళలకు రిజర్వేషన్ అమలును వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ పక్రియను డీలి మిటేషన్‌తో అనుసంధానం చేయడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. త◻ణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అందరూ పార్లమెంట్‌కు హాజరుకావడం కష్టమవుతోందని ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు సాగరికా ఘోష్ తెలిపారు. అయితే టీఎంసీ వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. విపక్ష ఎంపీలు ఓటింగ్‌కు హాజరు కాకపోతే అది ప్రభు త్వానికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని హెచ్చరిం చినట్టు సమాచారం. అన్ని పార్టీలు తప్పనిసరిగా హాజరై బిల్లును వ్యతిరేకించాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా.. తమిళనాడులోనూ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ డీఎంకే ఎంపీలు పూర్తి స్థాయిలో హాజరవుతారని ఆ పార్టీ ప్రతినిధి టీఆర్.బాలు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని కొందరు విపక్ష నేతలు ఇప్పటికే తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయంగా కొత్త సమీకరణాలకు దారితీ స్తుండగా.. విపక్ష ఐక్యతకు ఇది పరీక్ష కాలంగా మారింది. మహిళల రిజర్వేషన్ల అమలు, నియోజ కవర్గ పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తాజాగా స్పందించారు. మీడియా ప్రతిని ధుల ప్రశ్నలకు స్పందిస్తూ తమ పార్టీ వైఖరిని ముందే తెలియజేశామని అన్నారు. ఈ విషయంలో అదనంగా తాను చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన బిల్లులను గురువారం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్, హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభ ముందుకు తీసుకొచ్చారు. 131వ రాజ్యాంగసవరణ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను మంత్రి మేఘ్‌వాల్ ప్రవేశపెట్టగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో నియోజక వర్గాలకు సంబంధించిన బిల్లును అమిత్ షా సభ ముందు పెట్టారు. బిల్లులను అనుమతించాలా? వద్దా? అన్న అంశంపై ఓటింగ్ జరగ్గా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు.

# గంగా తీరంలో రాజకీయ తరంగాలు

### నిరంతర పోరాటాల రాష్ట్రం: పశ్చిమ బెంగాల్ రాజకీయ వైవిధ్యం

### దీదీ వర్సెస్ మోదీ: బెంగాల్ అస్తిత్వానికి, జాతీయ వాదానికి మధ్య సాగుతున్న సమరం




భారత రాజకీయ పటంలో పశ్చిమ బెంగాల్ ఒక విలక్షణమైన రాష్ట్రం. ఇక్కడి రాజకీయం కేవలం అధికార మార్పిడికి సంబంధించింది కాదు; అది సంస్కృతి, సిద్ధాంతం మరియు పోరాట పటిమల కలయిక. దేశంలోని ఇతర రాష్ట్రాలలో కుల రాజకీయాలు రాజ్యమేలు తుంటే, బెంగాల్‌లో మాత్రం దశాబ్దాల పాటు భావజాల ఆధారిత ఓటింగ్ ధోరణి కొనసా గడం విశేషం. 1977 నుండి 2011 వరకు దాదాపు 34 ఏళ్ల పాటు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) నేతృత్వంలోని ఎడమ పక్ష ఫ్రంట్ నిరంతరాయంగా పాలన సాగించడం ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక అరుదైన ఘట్టం. జ్యోతిబసు, బుద్ధదేవ్ భట్టాచార్య వంటి ఉద్దండుల నేతృత్వంలో సాగిన ఈ సుదీర్ఘ పాలనలో భూ సంస్కరణలు, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం వంటి విప్ల వాత్మక మార్పులు సంభవించినప్పటికీ, అదే పాలన కాలక్రమేణా పారిశ్రామిక స్తబ్దతకు, యువతలో నిరుద్యోగానికి దారితీసింది. ఈ నేపథ్యంలోనే మమతా బెనర్జీ అనే ఒక ధీరవనిత నాయకత్వంలో తృణమూల్ కాంగ్రెస్ (TMC) ఆవిర్భవించి, బెంగాల్ రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేసింది.

బెంగాల్ రాజకీయాల్లో 2011 ఒక చారిత్రా త్మక సంవత్సరం. సింగూర్‌లో టాటా మోటార్స్ నానో ప్రాజెక్టుకు వ్యతిరేకంగా జరిగిన భూసేక రణ ఉద్యమం, నందిగ్రామ్‌లో పోలీసు కాల్పుల ఘటనలు ఎడమపక్ష కోటను కూల్చివేసేందుకు పునాదులు వేశాయి. 'మా, మాటి, మనుష్' (తల్లి, భూమి, ప్రజలు) అనే భావోద్వేగ భరిత నినాదంతో మమతా బెనర్జీ ప్రజల్లోకి వెళ్లారు. సామాన్యుడి గొంతుకగా మారిన ఆమె, పారి శ్రామికీకరణ పేరుతో జరుగుతున్న బలవంతపు భూసేకరణను తీవ్రంగా వ్యతిరేకించి రైతు పక్ష పాతిగా ముద్ర వేసుకున్నారు. దీని ఫలితంగా 2011 అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ అనూహ్య విజయం సాధించి, మూడు దశాబ్దాల ఎడమపక్ష పాలనకు చరమగీతం పాడింది. ఆ విజయం కేవలం ఒక పార్టీ ఓటమి కాదు, బెంగాల్‌లో ఒక యుగపు ముగింపు మరియు కొత్త రాజకీయ శకానికి ప్రారంభం. అప్పటి వరకు నామమాత్రంగా ఉన్న తృణమూల్, ఒక్కసారిగా ప్రధాన శక్తిగా ఎదిగింది.

అధికారంలోకి వచ్చిన తర్వాత మమతా బెనర్జీ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకునే దిశగా అడుగులు వేశారు. 2016 అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆమెపై అనేక విమర్శలు, శారదా చిట్ ఫండ్ వంటి కుంభకోణాల ఆరోప ణలు వచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలవు తున్న సంక్షేమ పథకాలు ఆమెను కాపాడాయి. ఆ ఎన్నికల్లో తృణమూల్ 294 స్థానాలకు గాను 211 స్థానాలను గెలుచుకుని తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఆ సమయంలో భారతీయ జనతా పార్టీ కేవలం 3 స్థానాలకే పరిమితమైనప్పటికీ, లోలోపల హిందూ ఓట్లను సమీకరించే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. బెంగాల్ రాజ కీయాల్లో అంతవరకు అంతర్లీనంగా ఉన్న మత పరమైన ధ్రువీకరణ క్రమంగా బహిర్గతం కావడం మొదలైంది. ముఖ్యంగా సరిహద్దు జిల్లాల్లో అక్రమ వలసలు, బుజ్జగింపు రాజకీ యాలనే అంశాలను భాజపా తన అస్త్రాలుగా మలుచుకుంది.

2019 లోక్‌సభ ఎన్నికలు బెంగాల్ రాజకీ యాల్లో మరో మలుపు. జాతీయ స్థాయిలో మోదీ హవా, బెంగాల్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో భాజపా పెంచుకున్న కేడర్ బలం కలిసి ఆ పార్టీని 18 లోక్‌సభ స్థానాల్లో విజయ కేతనం ఎగురవేసేలా చేశాయి. ఓటు శాతం పరంగా తృణమూల్ (43%) కు దాదాపు దరి దాపుల్లోకి భాజపా (40%) చేరుకోవడం రాజకీయ విశ్లేషకులను విస్మయానికి గురిచే సింది. ఈ ఫలితం 2021 అసెంబ్లీ ఎన్నికలకు రణక్షేత్రాన్ని సిద్ధం చేసింది. 2021 ఎన్నికలు కేవలం బెంగాల్ ఎన్నికలుగా కాకుండా, జాతీయ స్థాయిలో మోదీ–అమిత్ షా ద్వయానికి మరియు మమతా బెనర్జీకి మధ్య జరిగిన అస్తిత్వ పోరాటంగా మారాయి. 'ఖేలా హోబే' (ఆట మొదలైంది) అనే నినాదంతో మమత తన కేడర్‌లో ఉత్సాహం నింపగా, భాజపా తన సర్వశక్తులూ ఒడ్డి ప్రచారం చేసింది. ఫలితంగా తృణమూల్ 213 స్థానాలతో తిరిగి అధికారాన్ని కైవసం చేసుకుంది. అయితే, భాజపా తన స్థానాలను 3 నుండి 77 కి పెంచుకుని ప్రధాన ప్రతిప క్షంగా అవతరించడం ఆ పార్టీ ఎదుగుదలకు నిదర్శనం. మరోవైపు, ఒకప్పుడు రాష్ట్రానికి దిక్సూచిగా ఉన్న ఎడమపక్షాలు మరియు కాంగ్రెస్ సున్నా స్థానాలకు పడిపోవడం బెంగాల్ రాజకీయాలు పూర్తిగా ద్విముఖ పోటీగా మారిపోయాయని స్పష్టం చేశాయి.

ప్రస్తుత రాజకీయ స్థితిగతులను విశ్లేషిస్తే, తృణమూల్ కాంగ్రెస్ విజయావకాశాలు ప్రధానంగా మహిళా ఓటర్లపై ఆధారపడి ఉన్నాయి. 'లక్ష్మీ భండార్' (మహిళలకు ఆర్థిక సాయం), 'కన్యాశ్రీ' (బాలికల విద్య), 'సబూజ్ సాథీ' (సైకిళ్ల పంపిణీ) వంటి పథకాలు మమతకు గట్టి ఓటు బ్యాంకును నిర్మించాయి. బెంగాల్ జనాభాలో సుమారు 27 శాతం ఉన్న ముస్లిం ఓటర్లు కూడా అత్యధికంగా తృణమూల్ వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే, పార్టీని అవినీతి ఆరోపణలు వెంటాడు తున్నాయి. పార్థా ఛటర్జీ, జ్యోతిప్రియా మల్లిక్ వంటి కీలక నేతలు జైలు పాలు కావడం పార్టీ ప్రతిష్ఠను కొంత దెబ్బతీసింది. అయినప్పటికీ, స్థానిక స్థాయిలో తృణమూల్ కేడర్ బలం, మమతా బెనర్జీ చరిష్మా ఆ పార్టీని పటిష్టంగా ఉంచుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా తృణమూల్ తన పట్టును నిలబెట్టుకో వడం దీనికి నిదర్శనం.

భారతీయ జనతా పార్టీ విషయానికి వస్తే, ఆ పార్టీ ప్రధానంగా హిందూ ఓట్ల ఏకీకరణపై దృష్టి పెట్టింది. ఉత్తర బెంగాల్ మరియు మతువా వర్గం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో భాజపా కు బలమైన మద్దతు ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు, జాతీయవాదం మరియు తృణమూల్ సర్కారుపై ఉన్న వ్యతిరేకతను ఓట్లుగా మలుచు కోవాలని ఆ పార్టీ చూస్తోంది. సందేశ్‌ఖాలీ వంటి ఘటనలను భాజపా రాజకీయంగా బాగా వాడుకుంది. అయితే, రాష్ట్ర స్థాయిలో మమతకు దీటైన నాయకత్వం లేకపోవడం మరియు స్థానిక కేడర్ మధ్య సమన్వయ లోపం ఆ పార్టీకి పెద్ద మైనస్‌గా మారాయి. బెంగాలీ అస్తిత్వం మరియు 'బయటి వ్యక్తులు' అనే భావనను తృణమూల్ బలంగా ప్రచారం చేయడంతో, భాజపా ఒక హిందీ భాషా పార్టీ అనే ముద్రను చెరిపి వేసుకోవడానికి తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది.

ఎడమపక్షాలు మరియు కాంగ్రెస్ పునరుద్ధరణ ప్రయత్నాలు ప్రస్తుతం ప్రాముఖ్యత సంతరించు కుంటున్నాయి. ఇటీవలి కాలంలో విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలు 'మినూ సే' (కొత్త తరం) నాయకత్వాన్ని తెరపైకి తెచ్చాయి. మహ్మద్ సలీం వంటి సీనియర్ నేతలు పార్టీని క్షేత్రస్థా యిలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ముస్లిం ఓట్లు తృణమూల్ వైపు, హిందూ ఓట్లు భాజపా వైపు చీలిపోవడంతో ఈ కూటమికి పట్టు దొరకడం కష్టమవుతోంది. ఒకవేళ వీరు కనీసం 15 నుండి 20 శాతం ఓట్లు సాధించగలిగితే, అది తృణమూల్ కంటే భాజపా కే ఎక్కువ నష్టం కలిగించే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రభుత్వ వ్యతిరేక ఓటు గతంలో భాజపాకు వెళ్లగా, ఇప్పుడు అది ఎడ మపక్షాల వైపు మళ్లే అవకాశం ఉంది.

మొత్తంగా చూస్తే, పశ్చిమ బెంగాల్ రాజకీయం ప్రస్తుతం ఒక సంక్లిష్ట దశలో ఉంది. ఇది కేవలం అభివృద్ధి మరియు సంక్షేమం చుట్టూ తిరిగే రాజకీయం కాదు; ఇక్కడ 'బెంగాలీ అస్తిత్వం' వర్సెస్ 'జాతీయవాదం', 'సెక్యుల రిజం' వర్సెస్ 'ధ్రువీకరణ' మధ్య నిరంతర యుద్ధం సాగుతోంది. అక్రమ వలసలు, సరిహద్దు భద్రత, పారిశ్రామికీకరణ మరియు నిరుద్యోగం వంటి అంశాలు ప్రధాన ఎజెండాగా ఉన్నప్పటికీ, అంతిమంగా ప్రజలు నాయకత్వ స్థిరత్వానికి మరియు సంక్షేమ పథ కాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో తృణమూల్ కాంగ్రెస్ తన అవినీతి మరకలను ఎలా కడుక్కుంటుందో, భాజపా తన 'బెంగాలీ ముఖ చిత్రాన్ని' ఎలా నిర్మించు కుంటుందో చూడాలి. సిద్ధాంతాల నుండి వ్యక్తిగత విమర్శల వరకు, గ్రామ సభల నుండి సుప్రీంకోర్టు వరకు బెంగాల్ రాజకీయం ఎప్పుడూ ఒక రణరంగమే. ఈ పోరులో అంతిమ విజేత ఎవరన్నది ప్రజల చైతన్యం మరియు మారుతున్న రాజకీయ సమీకరణాలపై ఆధారపడి ఉంటుంది. బెంగాల్ ఇచ్చే తీర్పు ఎప్పుడూ దేశ రాజకీయాలకు ఒక దిక్సూచిగానే నిలుస్తుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

# బొప్పాయి వర్సెస్ పైనాపిల్.. ఏది బెస్ట్..?



**వేసవిలో వేడి, జీర్ణక్రియ మందగించడం వల్ల కడుపు ఉబ్బరం సాధారణ సమస్యగా మారుతుంది. సమ్మర్‌లో చాలా మందిలో వచ్చే ఉదర సంబంధిత సమస్యలలో ప్రధానమైనది బ్లోటింగ్ (కడుపు ఉబ్బరం). దీనిని తగ్గించడంలో బొప్పాయి , పైనాపిల్ రెండూ అద్భుతంగా పనిచేస్తాయి. అయితే, వీటిలో ఏది ఎక్కువ ప్రభావవంతమైనదో తెలియాలంటే పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే..**





**బొప్పాయి** : బొప్పాయిలో పాపైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్ ఉంటుంది. ఇది మనం తీసుకునే మాంసాహారం లేదా ఇతర ప్రోటీన్లను త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. బొప్పాయిలో ఫైబర్ (పీచు పదార్థం) మరియు నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఇది పేగుల కదలికను మెరుగుపరిచి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. క్రమం తప్పకుండా బొప్పాయి తినడం వల్ల జీర్ణక్రియ క్రమబద్ధీకరించబడుతుంది.

అనాసపండు (Pineapple): అనాసపండులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ మిశ్రమం ఉంటుంది. ఇది కేవలం జీర్ణక్రియకే కాకుం డా, పొట్టలో కలిగే అసౌకర్యాన్ని, వాపును తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అనాసపండు తిన్న వెంటనే జీర్ణ ప్రక్రియ వేగవంతమవుతుంది. కాబట్టి భారీ భోజనం తర్వాత వచ్చే ఉబ్బరానికి ఇది తక్షణ పరిష్కారం.

**ఏది ఎప్పుడు ఎంచుకోవాలి?:**
భోజనం చేసిన తర్వాత కడుపు భారంగా, ఉబ్బరంగా అనిపిస్తే అనాసపండు ముక్కలను తీసుకోవడం ఉత్తమం. ఇది ఆహారాన్ని త్వరగా విచ్ఛిన్నం చేస్తుంది. లేక మీకు నిరంతరం గ్యాస్ లేదా జీర్ణ సమస్యలు ఉంటే, ప్రతిరోజూ ఉదయం బొప్పాయిని ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇది జీర్ణవ్యవస్థను దీర్ఘకాలికంగా ఆరోగ్యంగా ఉంచుతుంది.

వేసవిలో ఈ రెండు పండ్లు కూడా మేలు చేస్తాయి. అయితే, వీటిని ఖాళీ కడుపుతో లేదా భోజనం చేసిన కాసేపటి తర్వాత తీసుకోవడం వల్ల గరిష్ట ప్రయోజనాలు పొందవచ్చు. అధికంగా చక్కెర కలిపిన జ్యూస్‌ల కంటే నేరుగా పండు ముక్కలను తినడం వల్ల అందులోని ఎంజైమ్‌లు, పీచు పదార్థం పూర్తిస్థాయిలో మన శరీరానికి అందుతాయి.

రాత్రిపూట ఎందుకు

# ఆకలి వేస్తుంది..?

నమ్మలేని నిజాలు..

**కొంతమంది పగటిపూట బాగా తింటారు.. కానీ వారికి తరచుగా రాత్రిపూట ఆకలి వేస్తుంది. ఉదాహరణకు, వారు తెల్లవారుజామున 2 లేదా 3 గంటలకు మేల్కొంటే, వారికి ఏదైనా తినాలనిపించవచ్చు.. కానీ ఇలా ఎందుకు జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఇది కేవలం ఒక అలవాటా, లేక దీని వెనుక ఏదైనా ఆరోగ్య సమస్య ఉందా? అనే సందేహాలు తరచూ కలుగుతుంటాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. కొన్నిసార్లు రాత్రిపూట ఆకలి వేయడం సాధారణమే, కానీ ప్రతిరోజూ అలా జరగడం మంచిది కాదు. రాత్రిపూట ఆకలి వేయడం వెనుక గల కారణాల గురించి ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి..**



ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో సీనియర్ రెసిడెంట్ అయిన డాక్టర్ దీపక్ కుమార్ సుమన్, రాత్రిపూట ఆకలిగా అనిపించడం అంటే శరీరానికి రాత్రిపూట కూడా శక్తి అవసరమని అర్థం అని వివరిస్తున్నారు. అటువంటి పరిస్థితిలో, మెదడు శరీరానికి ఆకలి సంకేతాలను పంపుతుంది. ఏదో ఒక కారణం చేత రాత్రి ఆలస్యంగా మేల్కొని ఉండే వ్యక్తులకు ఇది తరచుగా జరుగుతుంది.

**ఇది అనారోగ్యానికి సంకేతం కావచ్చునా?**

కొన్ని సందర్భాల్లో, రాత్రిపూట తరచుగా ఆకలి వేయడం ఒక లక్షణం కావచ్చు. వైద్యపరంగా దీనిని 'నైట్ ఈటింగ్ సిండ్రోమ్' అని పిలుస్తారు. ఈ సిండ్రోమ్‌లో, ఒక వ్యక్తికి రాత్రిపూట ఆకలి పెరిగి, తినడానికి తరచుగా నిద్రలేస్తారు. అయితే, ఈ సిండ్రోమ్ ప్రతిరోజూ సంభవిస్తేనే వస్తుంది. వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఇలా జరగడం సాధారణం.

**రాత్రి ఆలస్యంగా మేల్కొని ఉండటానికి.. ఆకలికి మధ్య సంబంధం ఏమిటి?**

రాత్రిపూట ఆలస్యంగా మేల్కొని ఉండే వారికి తరచుగా తగినంత నిద్ర ఉండదని డాక్టర్ దీపక్ వివరిస్తున్నారు. దీనివల్ల శరీరంలోని గ్రెలిన్ అనే హార్మోన్ సరిగ్గా పనిచేయదు. నిద్రలేమి ఈ హార్మోన్‌ను పెంచుతుంది.. దీనివల్ల రాత్రిపూట తరచుగా ఆకలి బాధలు కలుగుతాయి. ఈ ధోరణి కొనసాగితే, అది సాధారణం కాదు. ఇది ఊబకాయం నుండి కాలేయ వ్యాధుల వరకు దేనికైనా దారితీయవచ్చు.

# పడిగాపులు కాస్తున్న రైతన్న..!!

## పట్టించుకోని అధికారులు..! రోడ్డెక్కి అన్నదాత నిరసన.!



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 16 (నినాదం):** ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను మార్కెట్ కు తీసుకువస్తే వారం రోజులుగా ఎర్రటి ఎండలో రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్న రేపు మాపు కొంటాం అంటూ అధికారులు చెబుతున్నారే తప్ప కొనడం లేదని ప్రజా పాలనలో ఇదేమి దౌర్భాగ్యం అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో పి.ఎసి.ఎస్. ద్వారా నేరుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రశీ నాగర్ కర్నూల్ జిల్లా మార్కెట్ యార్డులో కొనసాగుతుంది. రైతు సోదరులు ఈసారి అధికంగా మొక్కజొన్న పంట వేయడంతో పంట దిగుబడి అధికంగా వచ్చింది. దీంతో మార్కెట్ యార్డుకు ధాన్యం భారీ మొత్తంలో రావడం తో మార్కెట్ యార్డ్ ఆవరణ మొత్తం మొక్కలతో నిండిపోయింది. గత వారం రోజులుగా రైతులు రాత్రింబవళ్లు మార్కెట్ యార్డులోనే పడిగాపులు కాస్తున్నారు మార్క్ ఫెడ్ డి.ఎం. వచ్చి సమస్యను పరిష్కరిస్తామని చెప్పి వెళ్లిన అధికారులు మాత్రం తమకు (గన్ని బ్యాగ్స్) సంచులు ఇవ్వడం లేదని (మ్యాచర్) తేమను కూడా చూడడం లేదని మధ్య దళారులు కొంతమంది తమ ధాన్యాన్ని రాత్రుళ్ళు లారీల్లో నింపి తరలిస్తున్నారని రైతుల ధాన్యాన్ని గత వారం రోజులుగా కొనడం లేదని వర్షం వస్తే మొక్కజొన్నలు ఎందుకు పనికి రాకుండా పోతాయని తాము పండించిన పంట నాశనమైతుందని ఆగ్రహించిన రైతన్నలు ధాన్యం వెంటనే కొనాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన రహదారిపై ధర్నా కార్యక్రమం చేపట్టారు దీంతో రహదారికి ఇరువైపులా వాహనాలు భారీగా





నిలిచిపోవడంతో. పోలీసులు రంగ ప్రవేశం చేసి రైతులకు నచ్చజెప్పడంతో నిరసన కార్యక్రమాన్ని విరమింపజేసిన రైతులు మార్కెట్ యార్డ్ కు తరలి వెళ్లారు. చుట్టుపక్కల ఉన్న మండలాలలో కొనుగోలు కేంద్రాలు ఉన్నప్పటికీ పక్క జిల్లా రైతులు కూడా తమ ధాన్యాన్ని నాగర్ కర్నూల్ మార్కెట్ యార్డ్ కు తీసుకురావడంతో మార్కెట్ యార్డ్ అంతా రద్దీగా మారిందని రైతులు తాము పండించిన మొక్కలు పొలాల వద్ద ఆరబెట్టుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ నేనేపల్లి రమణారావు సూచించారు ప్రస్తుతం మార్కెట్ యార్డులో సరుకులు పోసుకునేందుకు స్థలం కూడా లేదని యార్డ్లో ఉన్న మొక్కలు పూర్తిగా తరలించే వరకు కొత్త సరుకు వచ్చే గురువారం వరకు లేదా తాము మళ్లీ ప్రకటన చేసే వరకు తీసుకురావద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు సహకరించాలని చైర్మన్ కోరారు. వర్షం వచ్చిన మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం తడవకుండా ఉండేందుకు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి సూచనల మేరకు తగు చర్యలు చేపట్టనున్నామని తెలిపారు.


బహుముఖ ప్రజ్ఞాశాలి

# బెంజమిన్ ఫ్రాంక్లిన్

## ఏప్రిల్ 17... బెంజమిన్ ఫ్రాంక్లిన్ వర్ధంతి

బెంజమిన్ ఫ్రాంక్లిన్ (జనవరి 17, 1706 – ఏప్రిల్ 17, 1790) అమెరికా విప్లవంలో పాల్గొని అమెరికా దేశాన్ని, రాజ్యాంగాన్ని స్థాపించిన విప్లవకారుల్లో ఒకడు. ఆయన బహుకళా ప్రావీణ్యుడు, గొప్ప రచయిత, చిత్రకారుడు, రాజకీయ నాయకుడు, శాస్త్రవేత్త, మేధావి. ఆయన కనిపెట్టిన వాటిలో "ఛత్వారపు కళ్ళద్దాలు", "ఓడొమీటర్ (ప్రయాణించిన దూరాన్ని సూచించేది)" మొదలగునవి చాలనే ఉన్నాయి. అగ్నిమాపక విభాగం, తపాలా సేవ, ఆసుపత్రి, లైబ్రరీ, అకాడమీ స్థాపనలో ఫ్రాంక్లిన్ ప్రధాన పాత్ర పోషించాడు. ఫ్రాంక్లిన్ "మొదటి అమెరికన్" అనే బిరుదుని కూడా పొందాడు.





బెంజమిన్ ఫ్రాంక్లిన్ 1706 జనవరి 17 ఆదివారం మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో జన్మించాడు. పిడుగులు పడి ఎన్నో విలువైన కట్టడాలు కూలిపోతూ ఉందడాన్ని చూసిన ఆయన, పిడుగుల బారి నుండి కట్టడాలను కాపాడటం కోసం "లైట్నింగ్ కండక్టర్" లను తొలిసారిగా 1752లో రూపొందించాడు. సముద్రం మీద కూడా ఎన్నో రకాల పరిశోధనలు చేసి సముద్రంలో చమురు వేస్తే దాని అలజడి తగ్గుతుందని కనుగొన్నాడు. ఆయన రూపొందించిన స్టౌవ్ లు, బైఫోకల్ కంటి అద్దాలు ఇప్పటికీ వాడబడుతూ ఉన్నాయి. ఆమ్లీకృతంగా ఉన్న భూములలో సున్నం కలిపి తటస్థం చేయవచ్చుని సూచించాడు. గాలి, వెలుతురు లేని చొట్ల అంటు వ్యాధులు త్వరగా ప్రబలుతాయని కూడా హెచ్చరించాడు.

బెంజమిన్ ఫ్రాంక్లిన్ తండ్రి బెన్ బోధకుడిగా మారాలని కోరుకున్నాడు. ఎనిమిదేళ్ళ వయసులో అతన్ని వ్యాకరణ పాఠశాలకు పంపాడు. పది సంవత్సరాల వయస్సు వరకు కొత్త పాఠశాలలోనే ఉన్నాడు. తన పాఠశాల రోజుల నుండి, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఒక నావికుడు కావాలనుకున్నాడు. అతని తండ్రి అంగీకరించలేదు.

బెన్‌ను తన అన్నయ్య ప్రింటింగ్ షాపులో నేర్చుకోవడానికి పంపాడు. బెన్ ఫిలడెల్ఫియా, తర్వాత ఇంగ్లాండ్‌లో ఈ అభ్యాసాన్ని కొనసాగించాడు. చివరికి ఫిలడెల్ఫియాలో తన సొంత ముద్రణ వ్యాపారాన్ని స్థాపించాడు.

రాజకీయాలతో సంబంధం పెట్టుకునే ముందు, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఫిలడెల్ఫియాలో ఒక ప్రింటింగ్ షాపును కలిగి, 1747 లో ప్రింటింగ్ నుండి రిటైర్ అయ్యాక, ఫిలడెల్ఫియా యొక్క పోస్ట్ మాస్టర్, బ్రిటిష్ నార్త్ అమెరికా కో–డిప్యూటీ పోస్ట్ మాస్టర్‌గా కూడా పనిచేశాడు. 1775 లో, అతను యునైటెడ్ స్టేట్స్ మొదటి పోస్ట్ మాస్టర్ జనరల్ అయ్యాడు.

బెంజమిన్ ఫ్రాంక్లిన్ సుదీర్ఘ ఆవిష్కరణల జాబితాలో బైఫోకల్స్, మెరుపు రాడ్, గ్లాస్ అర్మోనికా, ఒక లైబ్రరీ కుర్చీ, ఈత రెక్కలు, దీర్ఘకాల పరికరం, ఫ్రాంక్లిన్ స్టవ్, కాథెటర్ తదితరులు ఉన్నాయి. 1741 లో, బెన్ ఫ్రాంక్లిన్ స్టవ్ అనే ఇనుప కొలిమిని కనుగొన్నాడు. బెన్ వయసు పెరిగేకొద్దీ అతని దృష్టి క్షీణించింది. అతను చదవడానికి ఇష్టపడ్డాడు. రెండు జతల గ్లాసుల మధ్య మారడం అలసి పోయాడు. ఒకటి విషయాలు దగ్గరగా చూడటానికి అతనికి సహాయపడింది, మరొకటి దూరంగా చూడటానికి. అందువల్ల అతను రెండు జతల నుండి కటకములను సగానికి కట్ చేసి, ఆపై ప్రతి లెన్స్‌లో సగం ఒకే చట్రంలో ఉంచి, బైఫోకాల్స్‌ను కనుగొన్నాడు.

తన జీవిత కాలంలో, బెంజమిన్ ఫ్రాంక్లిన్ అనేక రచనలు చేశాడు. బాగా తెలిసిన వాటిలో పూర్ రిచర్డ్ యొక్క అల్మానాక్ , రిచర్డ్ సాండర్స్ అనే మారుపేరుతో రాసిన వార్షిక ప్రచురణ తదితరాలు.

బెంజమిన్ ఫ్రాంక్లిన్ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం, అమెరికన్ ఫిలాసఫికల్ సొసైటీ, పెన్సిల్వేనియా హాస్పిటల్ మరియు ఫ్రాంక్లిన్ మరియు మార్షల్ కాలేజీని స్థాపించారు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ తన జీవిత కాలంలో అనేక అంతర్జాతీయ ప్రయాణాలు చేశారు. 1776–84: ఫ్రాన్స్‌కు అమెరికన్ కమిషనర్‌గా పనిచేస్తూ, ఫ్రాన్స్‌తో కూటమి ఒప్పందంపై చర్చలు జరిపారు.

**ఫ్రాంక్లిన్ సుభాషితాలలో....**
మరణానంతరం కూడా గుర్తుండాలంటే చదవదగిన పుస్తకాలు వ్రాయి లేదా వ్రాయదగిన పనులు చెయ్యి. తృప్తి పేదవాణ్ని ధనవంతుడిగా చేస్తుంది. అసంతృప్తి గొప్పవాణ్ణి పేదవాడిగా మారుస్తుంది.
కోపంతో మొదలుపెట్టిన పని తప్పనిసరిగా అవమానాల పాలౌతుంది. ఖాళీ సమయం కావాలనుకుంటే సమయాన్ని సరిగ్గా వినియోగించుకోవాలి. కారణం లేకుండా ఎవరికి కోపం రాదు. అయితే ఎప్పుడోగాని సరైన కారణం ఉండదు. సహనం కలవాడు ఏదైనా సాధించగలడు. మంచి యుద్ధం, చెడ్డ శాంతి అనేది ఎప్పుడూ ఉండదు...
ఆయనకు జీవిత కాలంలో ఎన్నో గౌరవ పురస్కారాలు లభించాయి. రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ లో అతను సభ్యుడిగా ఎన్నుకోబడ్డాడు. అమెరికా స్వాతంత్ర్యం కోసం కృషి చేసి, 1766 జూలై 4న స్వాతంత్ర్య ప్రకటన చేస్తూ సంతకాలు చేసిన వారిలో ఫ్రాంక్లిన్ కూడా ఉన్నాడు. 1777 లో రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడు ఇతను కూడా ఎంతగానో సహకరించాడు. శాస్త్రవేత్తగా, రాజకీయవేత్తగా పరిణితి చెందిన ఆయన 1770 ఏప్రిల్ 17న మరణించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

నినాదం మార్కెట్

## లాభాల్లో ప్రారంభమై నష్టాల్లో ముగిసిన సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. యుద్ధం త్వరలో ముగియొచ్చన్న ట్రంప్ వ్యాఖ్యలతో ఉదయం భారీ లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా బ్యాంక్, ఆటో షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. అమెరికా–ఇరాన్ చర్చల పురోగతిపై ఉన్న అనిశ్చితి కూడా ప్రభావం చూపింది. సెనట?క్స్ ఇంట్రాడే గరిష్ఠాల నుంచి వెయ్యి పాయింట్ల మేర పతనమైంది.

సెన్సెక్స్ ఉదయం 78,677.56 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,111.24) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,730.32 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత యూటర్న్ తీసుకున్న సూచీ.. 77,674.93 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 122.56 పాయింట్ల నష్టంతో 77,988.68 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 34.55 పాయింట్ల నష్టంతో 24,196.75 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఇన్ఫోసిస్ స్టాక్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 96.30 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4808 డాలర్ల వద్ద ట్రేడవుతోంది

## ధరలు పెంచిన HUL.. లిరిల్, డవ్, పియర్స్ సబ్బులు ప్రియం

ప్రముఖ ఎఫ్ఎంసీజీ కంపెనీ హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సబ్బుల ధరలను పెంచేసింది. ముడి సరకు ధరలు, ప్యాకేజింగ్ ఖర్చులు పెరగడంతో ధరల పెంపు చేపట్టినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా లిరిల్, పియర్స్, డవ్ వంటి సబ్బుల ధరలు 100 గ్రాములకు రూ.2–3 చొప్పున పెరిగాయి. అంటే సుమారు 3–5 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ధరల సవరణతో లిరిల్ 100 గ్రాముల బార్ రూ.41కు చేరింది. పియర్స్ రూ.42, డవ్ సీరమ్ సోప్ రూ.60, డవ్ పింక్ సోప్ రూ.70కి పెంచింది. సబ్బులతో పాటు సర్ఫ్, రెడ్ లేబుల్ వంటి ఇతర ఉత్పత్తులూ ఈ జాబితాలో ఉన్నాయి. గతేడాది జీఎస్టీ రేట్ల సవరణతో ఉత్పత్తుల ధరలు తగ్గించిన హెచ్‌యూఎల్.. ఇరాన్ యుద్ధ ప్రభావంతో ధరలను పెంచేసింది. ముఖ్యంగా సబ్బుల తయారీలో కీలక ముడి పదార్థమైన పామ్ ఫ్యాటీ యాసిడ్ డిస్టిలేట్ ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో హెచ్‌యూఎల్ ఈ నిర్ణయం తీసుకుంది. సరఫరా కొరత, పామాయిల్ ధరల్లో ఒడుదొడుకుల కారణంగా ఇటీవల కాలంలో పీఎఫ్ఏడీ ధరలు విపరీతంగా పెరిగాయి. అదే సమయంలో పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలు రసాయన ముడి పదార్థాల ధరలు పెరిగాయి. దీనికితోడు సప్లయ్ చైన్ అంతరాయాలు, రవాణా ఖర్చులు, ఇంధన ఖర్చులు కూడా పెరిగాయని హెచ్‌యూఎల్ పేర్కొంది. కమొడిటీ ధరలు, క్రూడ్, పామాయిల్, ప్లాస్టిక్ ధరల పెరుగుదలతో ఎంపిక చేసిన ఉత్పత్తుల ధరలు పెంచామని, వినియోగదారులపై అధిక భారం పడకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు హెచ్‌యూఎల్ ప్రతినిధి పేర్కొన్నారు.

అనిల్ అంబానీ పిటిషన్

# కొట్టివేసిన సుప్రీంకోర్టు



**దిల్లీ:** వ్యాపారవేత్త అనిల్ అంబానీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అనిల్ అంబానీ, రిలయన్స్ కమ్యూనికేషన్‌కు చెందిన మోసపూరిత ఖాతాల విషయంలో చర్యలకు బాంబే హైకోర్టు అనుమతించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తన నిర్ణయాన్ని ప్రకటించింది. అయితే, బ్యాంకులిచ్చిన షోకాజ్ నోటీసులపై హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ వద్ద తన వాదనలు వినిపించుకోవడానికి అనిల్ అంబానీకి అనుమతినిచ్చింది. ఈ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని హైకోర్టుకు సూచించింది.

బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్ తన, రిలయన్స్ కమ్యూనికేషన్స్ ఖాతాలు మోసపూరితమైనవని ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ అనిల్ అంబానీ తొలుత బాంబే హైకోర్టు సింగిల్ బెంచ్ ముందు సవాల్ చేశారు. దీంతో వాటిపై స్టే విధించడంతో పాటు భవిష్యత్‌లోనూ చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇచ్చింది. మోసపూరిత ఖాతాలుగా గుర్తించే విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను పాటించలేదని ధర్మాసనం పేర్కొంది. ఈక్రమంలో మూడు బ్యాంకులు, ఆడిట్ సంస్థ బీడీఓ ఇండియా ఎల్ఎల్‌పీ ఈ తీర్పుపై అప్పీల్‌కు వెళ్లాయి. దీంతో డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేస్తూ తదుపరి చర్యలకు అనుమతిచ్చింది. ఈ క్రమంలోనే అనిల్ అంబానీ సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడా ఎదురుదెబ్బ తగిలింది.

## ట్రేడ్ డీల్‌కు ముందు.. అమెరికా వాణిజ్య ప్రతినిధితో భారత రాయబారి భేటీ

**వాషింగ్టన్: భారత్–అమెరికా మధ్య మరోసారి వాణిజ్య చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్‌తో.. అగ్రరాజ్యానికి భారత రాయబారి అయిన వినయ్ మోహన్ క్వాత్రా తాజాగా భేటీ అయ్యారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన అంశాలపై వీరివురూ చర్చలు జరిపారు.**



ఈ విషయాన్ని క్వాత్రా ఎక్స్ వేదికగా వెల్లడించారు. "ద్వైపాక్షిక సహకారంపై ఇరుదేశాలకు ఉన్న అవకాశాలపై మేం చర్చించాం. దీంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న కీలక పరిణామాల పైనా మాట్లాడుకున్నాం" అని భారత రాయబారి వెల్లడించారు. ఈ భేటీలో అమెరికా మాజీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ రాబర్ట్ ఓబ్రెయిన్ కూడా పాల్గొన్నారు. ట్రేడ్ డీల్ (తొలివిడ ఒప్పందం) కోసం భారత బృందం వచ్చేవారం వాషింగ్టన్‌కు వెళ్లనున్న వేళ వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక, గత నెలలో భారత్‌పై సెక్షన్ 301 కింద అమెరికా ప్రారంభించిన దర్యాప్తును విరమించుకునే అంశం పైనా వీరు చర్చించినట్లు సమాచారం.

భారత్–అమెరికా ఫిబ్రవరిలో విడుదల చేసిన సంయుక్త ప్రకటన ప్రకారం, భారత్‌పై టారిఫ్‌ను 18 శాతానికి తగ్గించడానికి అంగీకారం కుదిరింది. అయితే ట్రంప్ విధించిన ఈ ప్రతీకార టారిఫ్‌లు చెల్లవంటూ ఆ దేశ సుప్రీంకోర్టు తీర్పునివ్వడంతో టారిఫ్ పరంగా మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మార్పులపై చర్చలు జరిపి, తదుపరి కార్యాచరణను చేపట్టేందుకు భారత్, అమెరికా ముఖ్య సంధానకర్తలు ఏప్రిల్ 20 నుంచి మూడు రోజుల పాటు వాషింగ్టన్‌లో చర్చలు జరపనున్నారు.

ఇదిలాఉండగా..
భారత్‌పై ప్రకటించిన సెక్షన్ 301 దర్యాప్తును విరమించుకోవాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్‌కు కేంద్రం ఇప్పటికే విజ్ఞప్తి చేసింది. అమెరికా తయారీ రంగంపై తీవ్ర ప్రభావం చూపే 'సహేతుకం కాని విదేశీ ధోరణుల'ను అవలంబిస్తున్నాయా? అనే కోణంలో భారత్ సహా 15 దేశాలపై అగ్రరాజ్యం ఈ దర్యాప్తు చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో ఆయా దేశాలు అసమంజస వాణిజ్య విధానాలను అనుసరిస్తున్నాయని తేలితే వాటిపై టారిఫ్‌లు, జరిమానాలు విధించనున్నట్లు అమెరికా గతంలో వెల్లడించింది.

# చలివేంద్రం ఏర్పాటు

## బాటసారుల దాహార్తిని తీర్చేందుకు తోడ్పాటు

### బీఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ సుచిత్ర చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు జలిగం రాకేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఏసీపీ వెంకట్ రెడ్డి లు ముఖ్యఅతిథులుగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడితూ చలివేంద్రం ఏర్పాటుతో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఇంతగానో తోడ్పాటు అందిస్తాయని పేర్కొన్నారు. రహదారుల వెంట వెళ్లే వాహనదారులు బాటసారులకు వేసవి తాపాన్ని నివారించుటకు రహదారుల వద్ద ఏర్పాటు చేసే చలివేంద్రాల ద్వారా ప్రజలకు సేవచేయడం ఆ దైవానికి సేవ చేసినట్టేనని ఎమ్మెల్యే వివేకానంద, ఏసిపి వెంకట్ రెడ్డిలు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జీడిమెట్ల డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు, కుత్బుల్లాపూర్ డివిజన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే ఎస్టిపి ఏర్పాటు

### 18న అవగాహన కార్యక్రమం : ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు, ఏప్రిల్ 16(నినాదం):** ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే అమీన్పూర్ పరిధిలో ఎస్టిపి (సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) ఏర్పాటు పై నిర్ణయం తీసుకోనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమృత్ 2.0 పథకంలో భాగంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఏడు చెరువుల పరిధిలో 1100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వ్యయంతో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నంబర్ పరిధిలోని 10 ఎకరాలలో ప్లాంట్ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్లాంట్ ఏర్పాటు మూలంగా తమకు దుర్వాసన, అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని సమీప కాలనీల ప్రజలు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. ఈ నెల 18వ తేదీ శనివారం ఉదయం ప్లాంట్ ఏర్పాటు చేయబోయే స్థలంలోనే.. సంబంధిత శాఖల అధికారులు, కాలనీల ప్రజలతో కలిసి సంయుక్త సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు తమకున్న సందేహాలను అధికారులతో కలిసి నివృత్తి చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా అవసరమైన పక్షంలో హైదరాబాదులో ఏర్పాటు చేసిన ఎస్టీపి ప్లాంట్లను సైతం చూపించబోతున్నట్లు తెలిపారు. ప్లాంట్ ఏర్పాటుపై ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే తమ తొలి ప్రాధాన్యత అని తెలిపారు. సమావేశానికి కాలనీల ప్రజలందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

# మహిళలకు 33శాతం రిజర్వేషన్ అభినందనీయం

### కౌన్సిలర్ ఆర్.వాణిశ్రీ మధుసూదన్ యాదవ్



**కొడంగల్, ఏప్రిల్ 16(నినాదం):** పార్లమెంట్ లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం అభినందనీయమని కొడంగల్ మున్సిపల్ రెండోవార్డు కౌన్సిలర్ ఆర్.వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ అన్నారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగమే మహిళలకు33శాతం రిజర్వేషన్లు అని కొనియాడారు. మహిళా బిల్లు కు మద్దతు తెలిపిన బిఆర్ ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు అభినందనలు తెలియజేశారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

### చిలుక ఉపేందర్ రెడ్డి



**ఎల్ బినగర్, ఏప్రిల్ 16(నినాదం):** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆర్ కెపురం డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీ సంక్షేమ సంఘం వారు కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు కై స్థానిక సమాజ సేవకులు చిలుక ఉపేందర్ రెడ్డి వద్ద ఇట్టి విషయాన్ని ప్రస్తావించగానే వెంటనే స్పందించి సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ. 50వేలను విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు తోడ్పాటు నందిస్తాయని, ప్రతీ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరని, ఇప్పటికే పలు కాలనీలో సీసీ కెమెరాలు ఉన్నాయి. నేరం జరిగినపుడు దాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, పెద్ద పెద్ద నేరాలను కూడా సీసీ కెమెరాల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘం వారు చిలుక ఉపేందర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాంభూపాల్, ప్రధాన కార్యదర్శి రాధాక్రిష్ణ, మూర్తి, రామన్, కోట శ్రీనివాస్, భీమలింగం గార్లు యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దవూర సైదులు, వెంకటరమణ రెడ్డి(రాజు), శశి యాదవ్, నగేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక విజయం

### ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ సామాజిక వర్గాన్ని అత్యధిక జనాభా కలిగిన వర్గంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంపై ముదిరాజ్ సమాజం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కోకాపేటలోని ముదిరాజ్ ఆత్మగౌరవ భవన స్థలం వద్ద వేడుకలు మిన్నంటాయి. మహాత్మా జ్యోతిబా పూలే, రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాలకు నాయకులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బొర్రా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. కులగణన ద్వారా ముదిరాజ్ సామాజిక స్థితిగతులను శాస్త్రీయంగా గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. "ఇది కేవలం అంకెలు కాదు, దశాబ్దాల కాలంగా మా సామాజిక వర్గం ఎదురుచూస్తున్న గుర్తింపు" అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల హామీ మేరకు ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, ఇప్పుడు కులగణన వివరాలు వెల్లడించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని కొనియాడారు. ముదిరాజులకు పూర్తి స్థాయి న్యాయం జరగాలంటే, తక్షణమే బీసీ కమిషన్ స్పందించి తమను బీసీ–డి నుంచి బీసీ–ఏ కేటగిరీలోకి మార్చే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం త్వరలోనే ఈ దిశగా సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, ప్రవలిక కిరణ్, గణేష్, అనిల్ , సాయిరాం, రాజు అరుణ్, తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

### మురుగునీటి రహిత వాతావరణాన్ని అందించేలా చర్యలు చేపట్టాలి

### బిఆర్ఎస్ ఎల్పివిప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని డివిజన్ లో , బస్తీలలో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి పైప్ లైన్ కనెక్షన్ల నిర్మాణము, పైప్ లైన్ మరమ్మతు పనులపై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ జలమండలి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 2.04 కోట్ల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సరఫరా పైప్లైన్ పనులను త్వరగా ప్రారంభించి, పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలోని కాలనీలు, బస్తీలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రోజురోజుకు పెరుగుతున్న జనాభా, వెలుస్తున్న కాలనీలలో భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి సరఫరా పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు ప్రణాళికలు రచించి నూతన పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించే దిశగా ప్రజల అవసరాలకు అనుగుణంగా అవసరమైన చోట రిజర్వాయర్లను నిర్మించి భవిష్యత్తు అవసరాలకు సరిపోయే విధంగా త్రాగునీటిని అందించేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సరఫరా చేస్తున్న తాగునీటి నీరు వృధా కాకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నీటి ఎద్దడి కలగకుండా అధికారులు నివాసాలకు కావలసిన నీటిని సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంలు మాధవి, పరిమళ, వివిధ సెక్షన్ల డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు వాహనచోదకులకు అవగాహన






**వికారాబాద్, ఏప్రిల్ 16(నినాదం ):** రోడ్డు భద్రత పై జిల్లా పరిధిలోని నవాబుపేట మండలంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీ, వాహన చోదకులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ గిరి మాట్లాడుతూ విద్యార్థులు కూడా రోడ్డు భద్రత పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని వారికి వ్యాసరచన పోటీలు నిర్వయించినట్లు చెప్పారు. విద్యార్థులు కూడా చక్కటి ప్రతిభను కనబరిచినట్లు చెప్పారు. పోటీలో విజేత లకు తగిన ప్రోత్సాహక బహుమతులు అందజేసినట్లు చెప్పారు. అదేవిధంగా ఆటో, తదితర డ్రైవర్లకు కూడా అవగహన కల్పించామని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణను స్వచ్చందంగా ముందుకు రావాలని అన్నారు. ఈ లోకంలో కొనలేనిది ప్రాణమని ప్రాణాన్ని నిర్లక్ష్యానికి బలిచేయకూడదని హితవు పలికారు. ఎవరి ప్రాణాలకు వారే బాధ్యులని తెలిసి ప్రాణాలను పోగొట్టుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్



**వికారాబాద్, ఏప్రిల్16 (నినాదం):** వికారాబాద్ నియోజకవర్గం బంట్వారం మండల కేంద్రంలో జరిగిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని భాగంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. అనంతరం మోమిన్ పేట మండల కేంద్రంలోని రైతు వేదికలో 79 కళ్యాణలక్ష్మీ, 9 షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పలువురు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కుమార్ జన్మదిన వేడుకలు..




**మల్కాజిగిరి, ఏప్రిల్ 15(నినాదం):** ఈస్ట్ ఆనందబాగ్ మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కుమారుడు వై పవన్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం పివిఎన్ కాలనీలోని ఫ్యూచర్ ఫౌండేషన్ లోని అనాధ పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేసి, అనంతరం పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రశాంత్ కుమార్, ప్రేమలత సాయిచరణ్, సందీప్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**దుబ్బాక, ఏప్రిల్ 16(నినాదం):** దుబ్బాక ఐఓసీ భవనంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పర్స దేవరాజ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సర్పంచ్లతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కళ్యాణ లక్ష్మి చెక్కులకు నిధులు మంజూరు చేసి లబ్ధిదారులకు త్వరితగతిన అందజేయాలని కోరారు. ఇరిగేషన్ శాఖ అధికారులు ఫర్ ఎల్ డి కాల్వ పనులను కమ్మర్పల్లి, అచ్చుమాయపల్లి, పోతారం, శిలాజి నగర్ సీసీ కాలువగా పూర్తి చేసి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అన్ని గ్రామాలకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూ ఎస్ ఎఇ కోరారు. గ్రామాలలో ఉన్న పలు సమస్యలపై స్పందిస్తూ, సంబంధిత అధికారులు వాటిపై దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఒ శ్రీ రమేష్ , స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి తనుజ తహశీల్దార్ శ్రీ సంజీవ్ ఎఎంసి చైర్మన్లు కె.రవి హాజరయ్యారు. మండల డెవలప్మెంట్ ఆఫీసర్ భాస్కర్ చర్మ ఎంఈఓ ప్రభుదాస్ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ఏడుపాయలకు చేరిన నీరు

### పొట్ట దశలో ఉన్న పంటలకు ప్రాణం

### నీరు రావడంతో సేద తీరిన రైతన్న



**కొల్చారం, ఏప్రిల్ 16 ( నినాదం) :** కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పైతర చెక్ డాం వద్ద గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించారు. చివరి దశ లో ఉన్న పంటలను దృష్టిలో పెట్టుకొని ఆరు గాలం కష్టపడి శ్రమించిన రైతన్నలకు నీళు ఇప్పించడానికి ముఖ్యకారకులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కి సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సంబంధిత శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి కి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి కి ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారులు వేశీ నరేందర్ రెడ్డి కి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారు మల్లేశం గౌడ్ కు ప్రత్యేక హృదయ పూర్వక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్చారం మండలమాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లు గారు శ్రీనివాస్ రెడ్డి రంగంపేట మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ తుక్కాపూర్ మాజీ సర్పంచ్ శివప్ప గారి శ్రీశైలం పైతర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమేష్ మండల బీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేశం రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అల్లి చందు ఉపాధ్యక్షులు చిలక ప్రభాకర్ సీనియర్ నాయకులు యాదవ రెడ్డి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ దుర్గేష్ గౌడ్. సంగాయపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆగం గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ రామకృష్ణయ్య ఉపేందర్ గౌడ్ రంగంపేట పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ఏర్పుల రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గయ్య పైతర కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు మిద్దె లక్ష్మీనారాయణ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ప్రజలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచండి

### దివ్యాంగుల పెన్షన్ ఆరు వేలను వెంటనే అమలు చేయాలి

### రాష్ట్రంలో దివ్యాంగుల సమస్యల కోసం పోరాటం చేస్తాం

### టీఆర్ వి ఎస్ కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్



**జవహర్ నగర్, ఏప్రిల్ 16 ( నినాదం):** రాష్ట్రంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని, దివ్యాంగుల పెన్షన్ 6000 వెంటనే అమలు చేయాలని టి ఆర్ వి ఎస్ కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని టి ఆర్ వి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి జవహర్ నగర్ పరిధిలోని సూర్య నగర్ రాష్ట్రప్రధాన కార్యాల యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేషానికి టీఆర్వీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ మున్న రాష్ట్ర అధ్యక్షులు డా. షేక్ నయీమ్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాపుతూ, రాష్ట్రంలో ఉన్న దివ్యంగుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఎన్నికల హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ప్రధానంగా దివ్యాంగులకు 6000 రూపాయలు ఆసరా పింఛన్లు ఇస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం ఈరోజు వరకు కూడా అమలు చేయకపోవడం దారుణం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో వారి యొక్క అసమర్థత పాలనకు నిదర్శనం అని అన్నారు. ఎన్నికల ముందుకు దివ్యాంగులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశంలో టి ఆర్ వి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సుతారి రమేష్ ను నియమిస్తూ వారికి నియామక పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## నాగారం శిల్పనగర్‌లో నారాయణ స్కూల్ ప్రారంభోత్సవం

**కీసర, ఏప్రిల్ 16, (నినాదం) :** ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ శిల్ప నగర్లో నారాయణ స్కూల్ ప్రారంభోత్సవానికి హాజరైన నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డి, స్కూల్ యాజమాన్యం పాల్గొనడం జరిగింది.




## డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్





**మల్కాజిగిరి, ఏప్రిల్ 16 (నినాదం) :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంక టేశ్వర నగర్ షావలిష్ కంపెనీ వద్ద గురువారం సుమారు 10 లక్షల రూపాయల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల ను మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో బాబు, సత్యానారాయణ, సంపత్ రావు, బ్రహ్మయ్య, కిషోర్, విజయ్ కుమార్, లావణ్య, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులవుతున్న ఎన్‌సీసీ క్యాడెట్లకు ఘన వీడ్కోలు

### శిక్షణ పూర్తిచేసుకుని లెఫ్టినెంట్ హోదా పొందిన ఏ.ఎన్.ఓ. అజయ్ కుమార్‌కు సత్కారం







**పటాన్చెరు, ఏప్రిల్ 16(నినాదం) :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పట్టభద్రులవుతున్న ఎన్.సీ.సీ. క్యాడెట్లకు గురువారం హృదయపూర్వక వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడలు, ఎన్.సీ.సీ. డైరెక్టరేట్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో, గీతంతో పాటు, దేశానికి వారు అందించిన ఆదర్శప్రాయమైన సేవ, అంకితభావం, క్రమశిక్షణలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు పట్టభద్రులవుతున్న క్యాడెట్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్.సీ.సీ. శిక్షణ యొక్క నిజమైన విలువ కేవలం 'సి' సర్టిఫికేట్ సంపాదించడం వరకే పరిమితం కాదని చెప్పారు. 'ఇది మీకు స్థైర్యం, క్రమశిక్షణ, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని అందిస్తుంది. ఈ గుణాలే దేశానికి అర్థవంతంగా సేవ చేసేందుకు మీకు మార్గదర్శకంగా ఉంటాయి' అనీ అన్నారు. రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ గౌరవ అతిథులుగా హాజరై, పట్టభద్రులవుతున్న క్యాడెట్ల అంకితభావాన్ని, వారి సేవను ప్రశంసించారు. ఈ సందర్భంగా, అసోసియేట్ ఎన్.సీ.సీ. ఆఫీసర్ (ఏ.ఎన్.ఓ) లెఫ్టినెంట్ ఎస్. అజయ్ కుమార్ తన శిక్షణను విజయవంతంగా పూర్తిచేసి, లాంఛనంగా ఆ హోదాను స్వీకరించినందుకు అతిథులు ఆయనను అభినందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో, పట్టభద్రులవుతున్న క్యాడెట్లు తమ ఎన్.సీ.సీ. ప్రస్థానం ఎంత గొప్పదో పంచుకోగా, జూనియర్ క్యాడెట్లు తమ కృతజ్ఞతలు, అభినందనలను తెలియజేశారు. పట్టభద్రులవుతున్న క్యాడెట్లకు జ్ఞాపికలను అందజేశారు. ఎన్.సీ.సీ. విజయాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ప్రత్యేకంగా రూపొందించిన వీడియో, అలాగే మరపురాని క్షణాలను చిత్రీకరించిన ఆడియో–విజువల్ ప్రజెంటేషన్, ఈ కార్యక్రమానికి గత స్మృతులను జోడించాయి. క్యాడెట్లు ప్రదర్శించిన శాస్త్రీయ సంగీత ప్రదర్శనలు, ఆసక్తికరమైన కార్యకలాపాలు ప్రేక్షకుల మన్ననలను పొందాయి. సీనియర్ క్యాడెట్ల వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. అనంతరం గ్రూపు ఫోటో, విందుతో ఈ చిరస్మరణీయ వేడుక ముగిసింది.



## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 16(నినాదం):**
ఈనెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ కాళేశ్వరం, అనంతరం కాటారం మండలం నస్తురుపల్లిలో రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలకు పటిష్టమైన బందోబస్తు కేటాయించిన విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నస్తూర్ పల్లి బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలన్నారు. బహిరంగ సభా స్థలి వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని డీపీవోకు సూచించారు. ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. చేపట్టనున్న పనులను పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టర్ కు సూచించారు. హెలి ప్యాడ్, అప్రోచ్ రోడ్డు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అలాగే పబ్లిక్ మీటింగ్ వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని పీఆర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రాంతాల్లో లైటింగ్, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటుతో పాటు అంబులెన్సులు సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాళేశ్వర దేవాలయాన్ని విద్యుద్దీకరణ చేయాలని ఈఓను ఆదేశించారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ... అన్ని శాఖల అధికారులు వారి కేటాయించిన విధులపై ధ్రువీకరణ నివేదిక అందజేయాలని తెలిపారు. సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నెల 19, 20 తేదీలలో ఇసుక లారీలకు అనుమతి ఇవ్వొద్దని, మూసివేయాలని ఆయన తెలిపారు. విధులు నిర్వహించు సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏవో కు సూచించారు. అంతకుముందు కాళేశ్వరం నస్తూరి పల్లిలో సీఎం పర్యటన హెలిప్యాడ్ పనులను పరిశీలించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో హరికృష్ణ కాటారం డీఎస్పీ సూర్యనారాయణ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లేడీ లీడర్‌షిప్

# అక్రమాలకు ఫుల్‌స్టాప్

## పాలనలో ఒకరు, శాంతిభద్రతల్లో మరొకరు



జిల్లా కలెక్టర్ హరిత



ఎస్పీ నీతికా పంత్

- సమన్వయంతో చర్యలు, నాణ్యమైన సేవలు
- పర్యవేక్షణ టైట్, యంత్రాంగమంతా సెట్ రైట్
- పీడీఎస్ రైస్ స్మగ్లింగ్‌కు పూర్తి అడ్డుకట్ట
- ప్రజాపాలనకు ఆదర్శంగా కొమురంభీమ్ జిల్లా

### అతివలే ఉన్నతాధికారులు, విధుల్లో రాజీపడరు

**ఆ జిల్లాలో కలెక్టర్, ఎస్పీ ఇద్దరూ మహిళా అధికారులే.వారి సమాంతర ప్రజారంజక పాలన కొత్త దిశలో దూసుకెళ్తోంది. సమన్వయంతో తీసుకున్న కఠిన నిర్ణయాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. వారి కట్టుదిట్టమైన పర్యవేక్షణతో అవినీతి, అక్రమాలకు చెక్ పడింది. లేడీ అడ్మినిస్ట్రేషన్‌కు ఇది ప్రతిష్టాత్మక ఉదాహరణగా నిలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెరిగి, సేవలందించేతీరు మరింత పారదర్శకంగా మారింది. సమర్థ నాయకత్వంతో అభివృద్ధి, శాంతి భద్రతల్లో గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయి. ప్రముఖంగా ప్రభుత్వ చారిత్రక నిర్ణయమైన సివిల్ సప్లై అక్రమాల నియంత్రణ వీరి పటిష్టపర్యవేక్షణతోనే సాధ్యపడింది. వారే కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత,ఎస్పీ నితికాపంత్.వృత్తి ధర్మం విషయంలో ఏమాత్రం రాజీలేని సేవలందిస్తున్న ఈ ఇద్దరు లేడీ అధికారులపై నినాదం ప్రోత్సాహక ఓ ప్రత్యేక కథనం.**

*- కాగజ్ నగర్, ఏప్రిల్ 16 (నినాదం)*

**తొలి మహిళా కలెక్టర్ గా ప్రత్యేక మార్కు**

2013 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి సి.హెచ్. హరిత.. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా పనిచేసారు. అనంతరం వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ పరిపాలనా అనుభవాన్ని సంతరించుకున్నారు. తదుపరి మెదక్ జిల్లా కలెక్టర్‌గా సేవలందించి పాలనలో తనదైన ముద్ర వేసిన ఆమె, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శిగా విధులు నిర్వహించారు. పరిపాలనలో మరింత పటిష్టతను ప్రదర్శించారు. ఇలా విభిన్న శాఖల్లో విశిష్ట అనుభవాన్ని సంపాదించిన హరిత, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు 2026 జనవరి 20న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా తొలి మహిళా కలెక్టర్‌గా రికార్డు సృష్టించిన ఆమె, బాధ్యతలు చేపట్టిన వెంటనే కట్టుదిట్టమైన పరిపాలనకు శ్రీకారం చుట్టారు. అవినీతి, అక్రమాలపై కఠిన చర్యలు చేపట్టి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.



కొద్ది రోజుల క్రితం పోలీసులు ఓ రైస్ మిల్లులో రేషన్ బియ్యాన్ని పట్టుకున్న చిత్రం

**ప్రభుత్వ లక్ష్యానికి తగ్గట్టుగా సేవలు**

2016లో యూపీఎస్సీలో 217వ ర్యాంకుతో ఐపీఎస్‌గా ఎంపికైన నితికా పంత్... ఇండియన్ ఎకనామిక్ సర్వీసెస్‌లో అధికారిగా ప్రారంభించి, పట్టుదలతో ఖాకీ దారి ఎంచుకున్న ప్రతిభావంతురాలు. గ్రేహౌండ్స్‌లో శిక్షణ, సంగారెడ్డిలో ఏఎస్పీగా సేవలు, సైబరాబాద్‌లో మహిళా సంరక్షణ డీసీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా పనిచేసిన తొలి మహిళగా రికార్డు సృష్టించిన ఆమె, ఆదిలాబాద్ 2వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్‌గా అనుభవాన్ని సంతరించుకున్నారు.

**రేషన్ బియ్యం, పశురవాణా స్మగ్లింగ్ పై ఉక్కుపాదం**

ప్రభుత్వ లక్ష్యం, కలెక్టర్ ఆదేశానుసారం ఎస్పీ నితికాపంత్ రేషన్ బియ్యం స్మగ్లింగ్,అక్రమ పశురవాణాపై ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో ఆరోపణలు ఎదుర్కొన్న ఏ అధికారికీ చర్యలవిషయంలో ఎలాంటి మినహాయింపు ఇవ్వలేదు. దీనికి తిర్యాణీ ఎస్సై వెంకటేష్ పై చర్యలే తార్కానం. సదరు ఎస్సై గతంలో కాగజ్నగర్ టాస్క్ ఫోర్స్ లో పనిచేసినప్పుడు సట్టా మట్కా, గ్లైసిల్ పత్తి విత్తనాలు, రేషన్ బియ్యం స్మగ్లర్లనుండి మామూళ్లు తీసుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి.విచారణలో అవన్నీ నిజమేనని తేలినట్లు తెలిసింది. ఈ మేరకే వారం రోజుల క్రితం ఎస్పీ ఆయనపై సస్పెన్షన్ వేటువేటం గమనార్హం.

ఇలా విభిన్న బాధ్యతల్లో నైపుణ్యం చూపిన నితికా పంత్, 2025 నవంబర్ 22న కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించి శాంతిభద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలకు శ్రీకారం చుట్టారు. మహిళా భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజల్లో భరోసా నింపే పోలీసింగ్‌తో జిల్లాలో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆమె ప్రయాణం, పట్టుదలతో సాధించిన విజయం మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

NINADAM CINEMA

# స్వయంభూ నుంచి రారా ధీవర పాట ప్రోమో విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' పాటకి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది. దీనికి సంబంధించిన ఫుల్ పాటను ఈరోజు సాయంత్రం 6.03 గంటలకు విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.



# సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ.. ఏక్ దిన్



స్టార్ బ్యూటీ సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'ఏక దిన్'. అమిర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. హీరోయిన్ (సాయి పల్లవి) ఇందులో ఒక అరుదైన వ్యాధితో బాధపడుతుంటుంది. అయితే తనను ప్రేమించిన హీరో (జునైద్) అమెతో ఒక్కరోజు అయిన ప్రేమతో గడపాలని కోరుకుంటాడు. అయితే ఆ ఒక్క రోజు వారి జీవితాలను ఎలా మార్చేసింది అనేది కథాంశం. తెలుగులో ఈ చిత్రం ఒక రోజు అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా.. అమిర్ ఖాన్, మన్సూర్ ఖాన్, అపర్ణ పురోహిత్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రామ్ సంపత్ సంగీతం అందిస్తున్నాడు. సాయి పల్లవి హిందీలో నటిస్తున్న మొదటి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి.

# అభివృద్ధిలో భాగమా..!

# పులకేసి గ్రహణమా..?

## పదుల సార్లు వినతి... పట్టించుకునే దిక్కేది..!

**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 16 నినాదం**
జగిత్యాల మున్సిపల్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి ముందు ఫోజులు కొడుతున్న నాయకులు జగిత్యాల పట్టణంలో రోడ్ల పరిస్థితి చూస్తే అర్థమవుతుంది. ముఖ్యమంత్రి వద్ద చెప్పేదొకటి మున్సిపల్ పట్టణంలో జరిగే ఒకటి ఇందులో భాగమే ఈ రోడ్ల పరిస్థితి. జిల్లా కలెక్టర్ కు పదుల సార్లు వినతి సమర్పించారు. పట్టించుకున్న పాపాన పోలేదు. ఎందుకు ఈ రోడ్లకు గ్రహణం పట్టింది. ప్రభుత్వం 100 కోట్ల నిధులు మంజూరు చేసింది. జన సమర్థమైన పట్టణ అంతర్గత రోడ్లలో పర్టికులర్గా ఈ రోడ్లకే ఎందుకు గ్రహణం పట్టింది ఇప్పటికీ జవాబు దొరికిన ప్రశ్న. తాజాగా ఈ రోడ్లు త్వరత గతిన పూర్తి చేయాలని పట్టణ ప్రజల ఇక్కట్లను దూరం చేయాలంటూ మరో ప్రయత్నంగా వార్డు మాజీ కౌన్సిలర్ అనుమాళ్ళ జయశ్రీ కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.



**ఆ రోడ్లు ఇవే.. 11 సార్లు వినతి... సారాంశం ఒక్కటే..!**

అయ్యా.... కలెక్టర్ గారు... జగిత్యాల తహసీల్ చౌరస్తా నుండి టవర్, గంజ్ చౌరస్తా రోడ్డు, రోటరీ పార్కు పక్క సంది రోడ్లలో నిత్యం వేల మంది నడుస్తున్న రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. జగిత్యాల జిల్లా ఏర్పడ్డకూడ పట్టణ నడిబొడ్డున ఉన్న రోడ్లు గత 25 సం,, క్రితం వేసిన రోడ్లే ఉన్నాయి. జగిత్యాల మున్సిపాలిటీ వందల కోట్లు అభివృద్ధి చేస్తున్నాము అని ప్రజా ప్రతినిధులు, అధికారులు సందర్భాలలో మైకుల ముందు ఫోజులు కొడుతున్నారు. వందలకోట్ల అభివృద్ధిలో ఈ రోడ్లు అభివృద్ధి చేసుకోక పోవడం "అధికారుల నిర్లక్ష్యమా..?" " పట్టణ ప్రజలకు ఇది శాపమా..?" అగమ్య గోచర పరిస్థితి నెలకొంది, గతంలో ఈ రోడ్డు గురించి గత కలెక్టర్లకు అనేక సార్లు పిర్యాదు చేసారు. సమస్య పరిష్కారం నోచుకోవడం లేదు. గతంలో మ దరఖాస్తులు ఇచ్చినపుడు స్థానిక సంస్థల కలెక్టర్ బి.యస్. లత గారు నేను ఇచ్చిన దరఖాస్తును పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపి, తగు చర్య తీసుకొని నివేదిక సమర్పించాలని 28 జూన్ 2025 రోజున కమీషనర్ ను పంపారు . తిరిగి 5 డిసెంబర్ 2025 రోజున అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు రాజాగౌడ్ మరోసారి వినతిపత్రం సమర్పించారు. మళ్లీ అదే పాట మున్సిపల్ కమిషనర్ను సమగ్ర నివేదిక సమర్పించాలని అరిగిపోయిన రికార్డ్ చేశారు. ఇప్పటివరకు వరకు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో ఎమ్మెల్యే ప్రభావితం చేస్తున్నారు అనే విమర్శలు ఉన్నాయి. కలెక్టర్ వీలు చేసుకొని ఒక్కసారి ఈ రోడ్లను స్వయంగా పరిశీలించినట్లయితే ప్రజలు మరియు దుకాణ దారులు పడుతున్న (దుబ్బ, ధూళి మరియు కంకర రాళ్లతో)ఇబ్బందులు మీకు తెలుస్తాయి. ప్రజలు ఈ రోడ్ల మీద బండ్లు నడుపలేక సందులు వెతుక్కోని వెళ్ళే పరిస్థితి ఇప్పటికైనా వందల కోట్ల ఖర్చులో కేవలం రోడ్డుకు 15 లక్షలు వేసుకున్న 45 లక్షల రూ,, లతొ రోడ్లు వేసుకోవచ్చు. అను నిత్యం గ్రామాల నుండి వేరే జిల్లాల నుండి షాపింగ్ కు ఇతరత్రా పనులకు వేలాది మంది వస్తూ ఈ రోడ్ల గుండానే ప్రయాణిస్తుంటారు. ఈ రోడ్లను చూస్తే మన పట్టణ పరిస్థితి మరియు అభివృద్ధి అనేది కళ్ళకు కట్టినట్లు కనపడుతుంది. వందల కోట్లతో పట్టణ అభివృద్ధి చేస్తున్నా అని చెపుతున్న మాటల్లో కూడ ఈ రోడ్డు లేక పోవడం చాల భాదాకరం. ఇప్పటికైనా ఈ రోడ్లకు ఇరుప్రక్కల ఉన్న డ్రైనేజీ నిర్మాణం మరియు ఈ రోడ్లు కేవలం C.C రోడ్లు మాత్రమే వేయాలని జగిత్యాల పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**ఈ రోడ్లకు రాజకీయ గ్రహణం: మాజీ కౌన్సిలర్ హనుమల్ల జయశ్రీ**



వినతి పత్రం సమర్పించినప్పుడల్లా మున్సిపల్ కమిషనర్ ను నివేదిక కోరుతారు. నివేదిక సమర్పించిన తర్వాత పక్కన పడేస్తారు. అనేకసార్లు ఇలాగే జరుగుతుంది. ఈ రోడ్లు బాగు చేయడానికి అధికారులకు ఏమి ఇబ్బంది ఉందో చెప్పరు. చేస్తాంలే చూస్తాం లే అంటూ సంవత్సరాలు గడుస్తున్నాయి. పట్టణ ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కావాలని రోడ్లను ఇలా ఉంచుతున్నారని అర్థమవుతుంది.

# రమేశ్‌బాబు తనయుడు తెరంగేట్రం

## జయకృష్ణ హీరోగా శ్రీనివాసమంగాపురం



మంగ లేకపోతే తిరుపతి వదిలివెళ్లే ప్రసక్తే లేదు అంటున్నాడు శ్రీను. ఎంతగానో ప్రేమించిన మంగ తనది కాదు అని తెలిసిన క్షణం శ్రీను ఏ నిర్ణయం తీసుకున్నాడో తెలియాలంటే 'శ్రీనివాస మంగాపురం' చూడాల్సిందే. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు సోదరుడు రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిది. రవీనా టాండన్ కుమార్తె రషా థడానీ కథానాయిక. మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. అజయ్ భూపతి దర్శకుడు. అగ్ర నిర్మాత సి.అశ్వనీదత్ సమర్పణలో... చందమామ కథలు పిక్చర్స్ పతాకంపై పి.కిరణ్ నిర్మిస్తున్నారు. బుధవారం ఈ సినిమా టీజర్‌ని ప్రముఖ కథానాయకుడు మహేశ్‌బాబు సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. 'ఈ క్షణం ఇప్పటికిప్పుడు నీకేమనిపిస్తుంది... నేనస్సలు నీ ఫ్రెండ్ లిస్ట్‌లో ఉన్నానా' అంటూ కథానాయకుడు అడగ్గా, టాప్ టెన్‌లో ఉంటావులే... అంటూ కథానాయిక ఇచ్చే సమాధానంతో టీజర్ మొదలవుతుంది. శ్రీను, మంగా అనే యువ జంట చుట్టూ అల్లుకున్న కథతో ఈ చిత్రం రూపొందుతున్నట్టు తెలుస్తోంది. 'అందమైన జంట, ఆకట్టుకునే ప్రేమకథ, హత్తుకునే భావోద్వేగాలు, అత్యున్నత నిర్మాణ విలువలతో తెరకెక్కుతోన్న చిత్రమిది. తిరుపతి నేపథ్యం సినిమాకి మరింత కొత్తదనాన్ని తీసుకొచ్చింద'ని సినీవర్గాలు చెప్పాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787